TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.

పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 73 ISSUE NO : 73 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | శనివారం, ఆగష్టు 16 2025 Saturday,August,16,2025 | పేజిలు : 8 PAGES : 8 | వెల : రూ. 4/- RS : 4/-

# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

## గోల్కొండ కోటలో త్రివర్ణ పతకాం ఎగురేసిన సిఎం రేవంత్

- ఆలోచనలో స్పష్టత .. అమలులో పారదర్శకత
- రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యంతో పరిపాలన
- అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
- 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం
- 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ
- తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- డ్రగ్స్‌పై దాడితో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం..






హైదరాబాద్,ఆగస్ట్15:సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, మిగతా 2లో...

# దేశ రక్షణకు 'సుదర్శన చక్రం'



- ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ ప్రకటన
- 2035 నాటికి అత్యాధునిక ఆయుధ వ్యవస్థ అభివృద్ధి లక్ష్యం
- కీలక ప్రాంతాలకు పటిష్ఠమైన భద్రతా కవచం ఏర్పాటు
- శ్రీకృష్ణుడి ఆయుధం స్ఫూర్తితో ఈ మిషన్‌కు నామకరణం
- యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు
- ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి..ప్రసంగించిన ప్రధాని మోదీ

2లో.



# ట్రంప్-పుతిన్ సమావేశం..

2లో.

## కనీవినీ ఎరుగని భద్రత!

- ట్రంప్-పుతిన్ కీలక భేటీకి వేదికగా అలస్కా
- వారం రోజుల వ్యవధిలోనే హడావుడిగా ఏర్పాట్లు
- ఒకరికి మించి ఒకరు.. అమెరికా-రష్యా ఏజెంట్ల మధ్య నువ్వానేనా అన్నట్టు ఏర్పాట్లు

# గుడ్ గవర్నెన్స్‌తో పట్టాలపైకెక్కిస్తున్నాం

- ఎగువ నుంచి వరదను,బురదను భరిస్తున్నాం
- వృధానీటిని వాడుకుంటే తప్పేంటి
- రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం
- బనకచర్లతో ఎవరికీ నష్టం లేదన్న చంద్రబాబు
- రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యం
- ఎపికి పెట్టుబడుల వెల్లువ

విజయవాడ,ఆగస్ట్15 : గత వైకాపా ప్రభుత్వం ఏపీ బ్రాండ్‌ను నాశనం చేసింది. వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయింది. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలతో ఆర్థిక విధ్వంసం చేశారు. ఆ ఐదేళ్లు ఎక్కడా అభివృద్ధి జరగలేదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మిగతాది 2లో...





# తెలంగాణలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు



## రాజ్‌భవన్‌లో జెండా ఎగరేసిన గవర్నర్

హైదరాబాద్,ఆగస్ట్15: తెలంగాణ వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మిగతాది 2లో...

# మళ్లీ మూడు రోజుల పాటు వర్షాలు..



హైదరాబాద్,ఆగస్ట్15 : బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. అది దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా తీరాలు, వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళా ఖాతం అనుకుని ఉన్న ప్రాంతాలలో కొనసాగుతోందని విశాఖపట్నం తుఫాన్ హెచ్చరిక కేంద్రం అధికారి నాగభూషణం వెల్లడించారు. వీటి ప్రభావంతో రాగల మూడు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అయితే శుక్రవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశముందని చెప్పారు. ఈ నేపథ్యంలో తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొన్నారు. అలాగే కోస్తా తీర ప్రాంతంలోని అన్ని ప్రధాన పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక ఇప్పటికే జారీ చేశారని వివరించారు.

# నీటి వాటాలలో రాజీలేదు

- కృష్ణ,గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం
- హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ
- కాళేశ్వరంతో అప్పులకుప్ప చేసిన గత ప్రభుత్వం
- గోల్కొండ నుంచి సిఎం రేవంత్ ప్రసంగం

హైదరాబాద్,ఆగస్ట్15 : కృష్ణా గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే.. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మిగతాది 2లో...





# గెలిస్తే న్యాయం.. ఓడిపోతే అన్యాయమా?

- ఆంధ్రప్రదేశ్ కు అది డార్క్ సమయం.. వైసీపీ పాలనపై పవన్ విమర్శ
- కాకినాడలో స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం
- స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో కూటమి పాలన
- వైసీపీ హయాంలో గొంతెత్తితే దాడులు జరిగేవని ఆరోపణ

2లో.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 73
Saturday,august,16,2025
శనివారం,
ఆగష్టు 16, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# గుడ్ గవర్నెన్స్‌తో పట్టాలపైకెక్కిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)
అవకతవకలు వెలుగుచూస్తున్నాయి. పోలవరం నిలిచిపోయింది. అవరావతి ఆగిపోయింది. పెట్టుబడులు తరలిపోయాయని అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ... 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌కు మొదటి ముఖ్యమంత్రిగా ప్రజలు తనకు అవకాశం కల్పించారని చంద్రబాబు తెలిపారు. అనుభవం, ప్రజల సహకారంతో కష్టపడి దేశంలో టాప్ 3 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని నిలిపామన్నారు. 019లో వచ్చిన ప్రభుత్వం 5 సంవత్సరాల పాటు- రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. 2024 ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలవాలి అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చరిత్రాత్మక తీర్పునిచ్చారు. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు. 94 శాతం ÷-స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో కూటమిని దీవించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించాం. మేం అధికారాన్ని చేపట్టిన ఏడాదిలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్తుకు బాటలు వేసేలా పని చేశాం. తొలి సంతకం నుంచి సుపరిపాలన వైపు అడుగు వేశాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ప్రజల మద్దతు, మా సంకల్పం, దేవుడి దయతో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నాం. నేను ఈరోజు సవినయంగా, సగర్వంగా చెబుతున్నా కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు.. అభివృద్ధికి అడ్డు లేదు.. సుపరిపాలనకు పోటీలేదు. ఇది రికార్డు.. ఇదే ఆల్-టైమ్ రికార్డు అని మరోసారి చెబుతున్నా. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించాం. పంద్రాగస్టు వేడుకల్లో బనకచర్లపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్లతో ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. బనకచర్లపై ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని.. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వాడుకుంటాం అని అన్నారు. విజయవాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోమాట్లాడుత..ఎగువ రాష్ట్రాల వరద నీటితో నష్టాలనూ భరిస్తున్నామని.. అదే వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరమేంటి? అని పరోక్షంగా తెలంగాణ సర్కార్‌కు ప్రశ్నను సంధించారు. వరదను భరించాలి కానీ ఆ నీటిని వాడుకోవద్దా? అని నిలదీశారు. కాగా రాయలసీమను నీటితో



సశ్యశామలంగా చేసేందుకు బనకచర్ల ప్రాజెక్ట్ ను నిర్మిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. అయితే దీనికి తెలంగాణ సర్కార్ నో చెప్పడంతో వివాదం రాజుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య వివాదం నడుస్తూనే ఉంది.. అయితే, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం చంద్రబాబు నాయుడు.. బనకచర్లతో ఎవరికీ నష్టం జరగదు.. గోదావరి వృథా జలాలతో రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం.. బనకచర్ల ద్వారా గోదావరి వృథా జలాలు రాయలసీమకు మళ్లించాలని నిర్ణయించాం అన్నారు.. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వినియోగిస్తాం.. ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదన్నారు.. సముద్రంలోకి వృథా అవుతున్న నీటిని బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా వినియోగించుకుంటే తెలంగాణకి అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. వరదలు వచ్చినప్పుడు ఎగువ రాష్ట్రాలు నీటిని విడుదల చేస్తే కష్టనష్టాలు భరిస్తున్నాం. దిగువ రాష్ట్రంగా అదే వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలెందుకు? 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం.

2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని చెప్పారు. రాయలసీమలో సాగునీరు అందించే ఐకాపై గత ప్రభుత్వ నాటకం ఆడిందని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే 3,850 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు ప్రాధాన్యం ఇస్తూ 2026 జులై నాటికి నీరు ఇస్తామని తెలిపారు. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు పోలవరం నుంచి బనకచర్లకు నీరు అందిస్తాం అని ప్రకటన చేశారు. మిగులు జలాలను, వరద నీటిని ఉపయోగించుకుంటామని.. వరదను బరించాలి అయితే వాటిని వాడకూడదు అంటే ఎలా అని ప్రశ్నించారు. 785టిఎంసి నీళ్లు వివిధ రిజర్వాయర్ లలో నిల్వ ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.12,157 కోట్ల నిధులు విడుదల చేసింది. నిధుల విడుదలతో సకాలంలో పనులకు కేంద్రం సహకరించింది. 2028 నాటికి 'జల జీవన్ మిషన్' కింద ప్రతి గడపకు సురక్షిత తాగునీరు అందిస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో 4 వేల కి.మీ సీసీ రోడ్లు, 250 కి.మీ బీటీ- రోడ్లు నిర్మించాం. ఆరోగ్యాంధ్రప్రదేశ్ విధానంతో వైద్య శాఖను తీర్చిదిద్దాం. సీఎం సహాయనిధి నుంచి ఇప్పటి వరకూ రూ.552 కోట్లు-అందించాం. భవన నిర్మాణాలకు అనుమతులు సులభతరం చేశాం. వంద గజాల్లోపు స్థలాల్లో ఎలాంటి బిల్డింగ్ ప్లాన్ లేకుండానే ఇంటి నిర్మాణలకు అవకాశం కల్పించాం అని అన్నారు.

# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వీకరంచారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్ర్యం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ-పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా. ఆ రోజు వారి కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం నాకు శాశ్వతంగా గుర్తుంటుంది. రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా.. భావోద్వేగం. ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. పాడుబడి, మూతబడిన రేషన్ షాపుల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. పేదవాడి ఆశలు, ఆకలి తీర్చే భరోసా కేంద్రంగా నేడు గ్రామాల్లో రేషన్ షాపు పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. ఇది మేం తెచ్చిన మార్పు' అని సీఎం తెలిపారు. తెలంగాణ రైతుకు 2022 మే 6న వరంగల్ వేదికగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మేం మాట ఇచ్చాం. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా.. రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం.

# దేశ రక్షణకు 'సుదర్శన చక్రం'

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, దేశ రక్షణ రంగంలో ఒక చరిత్రాత్మక ప్రకటన చేశారు. భవిష్యత్తులో ఎదురయ్యే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు 2035 నాటికి 'సుదర్శన చక్ర' పేరుతో ఒక అత్యాధునిక ఆయుధ వ్యవస్థను అభివృద్ధి చేయనున్నట్లు ఎర్రకోట వేదికగా వెల్లడించారు. ఈ శక్తిమంతమైన సాంకేతిక రక్షణ కవచం దేశంలోని అన్ని కీలక ప్రాంతాలకు పూర్తి భద్రత కల్పిస్తుందని ఆయన స్పష్టం చేశారు.శ్రీకృష్ణుడి ఆయుధమైన సుదర్శన చక్రం స్ఫూర్తితో ఈ మిషన్‌కు పేరు పెట్టినట్లు ప్రధాని తెలిపారు. ఇది భారత రక్షణ వ్యూహంలో ఒక సాహసోపేతమైన మార్పుగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. "మారుతున్న యుద్ధ తంత్రాలకు అనుగుణంగా, వచ్చే పదేళ్లలో దేశానికి ఒక పటిష్ఠమైన సుదర్శన చక్ర కవచాన్ని నిర్మించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. 2035 నాటికి ఈ జాతీయ భద్రతా కవచాన్ని విస్తరించి, బలోపేతం చేసి, ఆధునికీకరిస్తాం. ఇందుకోసం దేశం 'సుదర్శన చక్ర మిషన్'ను ప్రారంభిస్తుంది" అని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ఈ మిషన్‌లో భాగంగా శత్రువుల దూకుడును అడ్డుకోవడమే కాకుండా, శక్తిమంతమైన ప్రతిదాడి చేసేందుకు వీలుగా కచ్చితమైన లక్ష్యాలను ఛేదించే వ్యవస్థ, అత్యాధునిక ఆయుధ సంపత్తిని సమకూర్చుకోనున్నట్లు ఆయన వివరించారు. రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాలతో సహా దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్యమైన ప్రదేశాలన్నింటినీ ఈ జాతీయ భద్రతా కవచం కిందకు తీసుకువస్తామని తెలిపారు.గత పదేళ్లలో అభివృద్ధి చేసిన టెక్నాలజీతో 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్ నుంచి వచ్చిన క్షిపణులు, డ్రోన్ల దాడులను భారత్ సమర్థవంతంగా నిలువరించిందని ప్రధాని గుర్తుచేశారు. యుద్ధ రంగంలో టెక్నాలజీ ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో, భారత సైనిక శక్తిని నిరంతరం మెరుగుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# గెలిస్తే న్యాయం.. ఓడిపోతే అన్యాయమా?

**● ఆంధ్రప్రదేశ్ కు అది డార్క్ సమయం.. వైసీపీ పాలనపై పవన్ విమర్శ**

2019 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్ లో చీకటి పాలన కొనసాగిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరోపించారు. బ్రిటీష్ పాలన మాదిరిగా నాటి వైసీపీ పాలన సాగిందని అన్నారు. ఈ మేరకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాకినాడలో జరిగిన వేడుకల్లో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎంతోమంది మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్ర్యం అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిగా కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతోందని వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, పెట్టుబడులు రావాలన్నా శాంతి భద్రతలు బలంగా ఉండాలని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు ప్రశాంతంగా, నిర్భయంగా, స్వేచ్ఛగా జీవిస్తున్నారని చెప్పారు. తమ ప్రభుత్వంలో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

**గెలిస్తే న్యాయం.. ఓడిపోతే అన్యాయమా?**

ప్రతిపక్ష నాయకుల తీరు ఎన్నికల్లో గెలిచినప్పుడు ఒకలా, ఓటమి పాలైతే మరోలా ఉంటుందని పవన్ కల్యాణ్ విమర్శించారు. 'ఓడిపోతే ఓటు చోరీ అంటున్నారు.. గెలిచినప్పుడు ఒక న్యాయం.. ఓడినప్పుడు మరో న్యాయమా?' అని నిలదీశారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఎవరైనా గొంతెత్తితే దాడులు జరిగేవని ఆరోపించారు. అవినీతికి అలవాటుపడిన వాళ్లు ఏమైనా చేస్తారు, ఎంతకైనా తెగిస్తారని పవన్ కల్యాణ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# ట్రంప్-పుతిన్ సమావేశం..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శుక్రవారం జరగనున్న అత్యంత కీలక సమావేశానికి అలస్కాలోని యాంకరేజ్ నగరం వేదికైంది. కేవలం వారం రోజుల వ్యవధిలోనే ఈ భేటీని ప్రకటించడంతో ఏర్పాట్ల కోసం అమెరికా అధికారులు యుద్ధప్రాతిపదికన పనిచేస్తున్నారు. వందలాది మంది సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, భద్రతా సిబ్బందితో యాంకరేజ్ నగరం ఒక శత్రు దుర్భేద్యమైన కోటలా మారిపోయింది.ప్రస్తుతం అలస్కాలో పర్యాటక సీజన్ కావడంతో ఈ ఏర్పాట్లు అధికారులకు పెను సవాలుగా మారాయి. నగరంలోని హోటళ్లన్నీ నిండిపోవడం, అద్దెకు కార్లు దొరక్కపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి కార్గో విమానాల్లో ప్రత్యేక వాహనాలను, కమ్యూనికేషన్ పరికరాలను, వైద్య సామాగ్రిని యాంకరేజ్‌కు తరలిస్తున్నారు. వందలాది మంది ఏజెంట్లు, సిబ్బంది నగరంలో మోహరించారు.ఈ శిఖరాగ్ర సమావేశం యాంకరేజ్‌లోని అతిపెద్ద సైనిక స్థావరమైన "జాయింట్ బేస్ ఎల్మెన్‌డార్ఫ్-రిచర్డ్‌సన్"లో జరగనుంది. ఈ సైనిక స్థావరానికి పటిష్టమైన భద్రత, నియంత్రిత గగనతలం ఉండటంతో పాటు, ప్రజలకు ప్రవేశం లేకపోవడం భద్రతాపరంగా కలిసివచ్చే అంశమని అధికారులు భావిస్తున్నారు. "ఇది పర్యాటక సీజన్ కావడంతో హోటళ్లు, కార్లకు కొరత ఉంది. సమావేశాన్ని సైనిక స్థావరంలో నిర్వహించడం వల్ల చాలా సమస్యలు తీరాయి" అని అలస్కా గవర్నర్ మైక్ డన్లీవీ తెలిపారు.ఈ

# నీటి వాటాలలో రాజీలేదు

(మొదటి పేజీ తరువాయి)
నీటి కోసమే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ వాటాలోని ప్రతి చుక్కా నీటిని తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడికి లొంగేది లేదు.. బెదిరేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను తీసుకుని తీరుతామని తేల్చి చెప్పారు. 4 కోట్ల ప్రజల పక్షాన తెలంగాణ హక్కులను సాధించుకుంటామన్నారు. తెలంగాణకు నీరు ఇచ్చాకే మిగితా ఎవరి-కై-నా ఇచ్చేదన్నారు. ఎవరెన్నీ కుట్రలు చేసిన తిప్పికొట్టే బాధ్యత మాదని అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు బలమని.. రాష్ట్ర రాజధానిలో సగర్వంగా మిస్ వరల్డ్ కాంపిటిషన్ నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ప్రపంచ నగరాలతో పోటీ- పడేలా హైదరాబాద్‌ను మరింత తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాలని.. ఇందు కోసం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని ఈ ఏడాది డిసెంబర్ కల్లా రిలీజ్ చేసి జాతికి అంకితమిస్తామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం గోదావరిలో కలిసిపోయిందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు హైడ్రాను అస్త్రంగా వాడుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుసినప్పుడు గతంలో పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి భేరీజు వేడుకోండన్నారు. ఎంత భారీ వర్షం పడినా గంటా, రెండు గంటల వ్యవధిలోనే ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి.. వరద నీటిని మళ్లించడంలో హైడ్రా బాగా పని చేస్తోందని ప్రశంసించారు. అక్రమ నిర్మాణాల విషయంలో చర్యలు తీసుకోవడం, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా సమర్థవంతంగా పని చేస్తోందన్నారు. హైడ్రా అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోందని, హైడ్రాను బూచిగా చూపి రాజకీయ లబ్ది పొందాలనుకోవడం దుర్మార్గం అని విమర్శించారు. పేదలు మురికి కూపంలో జీవితాలు వెల్లదీయాలని సంకుచితంగా ఆలోచించే వాళ్లే హైడ్రాను వ్యతిరేకిస్తూ దానిని ఒక బూచిగా చూపిస్తూ పేదల్లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఇప్పటి వరకు హైడ్రా 13 పార్కులు, 20 సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించింది. అంబర్ పేట బతుకమ్మ కుంటను పునరుద్ధరించింది. 30 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడింది. ఈరోజు సామాన్య ప్రజలు హైడ్రాకు పాలాభిషేకం చేస్తున్నారు. మేం అధికారం చేపట్టే నాటికి వారసత్వంగా 8 లక్షల 21 వేల 651 కోట్ల అప్పులు, బకాయిలుగా మిగిల్చి

# తెలంగాణలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, పథకాలను గురించి వివరించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు జెండా ఎగురవేశారు. వివిధ జిల్లా కార్యాలయాల ఎదుట ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు మువ్వన్నెల జెండాలతో మెరిసిపోయాయి. జిల్లా కేంద్రాల్లో మంత్రులు జెండా ఎగురేసి ప్రభుత్వ ప్రాధాన్యాలను వివరించారు. హైకోర్టులో చీఫ్ జస్టిస్ జెండా ఎగురేశారు. ఈకార్యక్రమానికి న్యాయవాదులు, న్యాయమూర్తులు హాజరయ్యారు.



## మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో జెండా వందన కార్యక్రమం



**నమస్తే భారత్ / కొడంగల్:** 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మద్దూరు మండలం పల్లెర్ల గ్రామంలో మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో గ్రామ శివారులోని అనంత చెరువు కట్టమీద జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సంఘం నాయకులతోపాటు గ్రామ ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శి తో పాటు ఫిషరీస్ సొసైటీ అధ్యక్షులు నెల్లి రాములు ముదిరాజ్, గ్రామ మాజీ ఎంపీటీసీ భార్గవి సంజీవ్ గౌడ్, అశోక్ మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో పాల్గొన్నా డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్



**నమస్తే భారత్ :-మహబూ బాబాద్,**79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్క రించుకుని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యా లయ ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15న వచ్చినా, తెలంగాణ ప్రజలకు అసలైన స్వాతంత్ర్యం 2023 డిసెంబర్‌లోనే వచ్చింది. ఆ సంవత్సరం ప్రజాస్వామ్య విలువలు పునరుద్ధరిం చబడి, అభివృద్ధి దిశగా కీలక అడుగులు వేయబడ్డాయి. ప్రజల ఆత్మగౌరవం కాపాడబడింది అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కినపల్లి రవీందర్ రావు, జిల్లా పట్టణ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళా విభాగ ప్రతినిధులు, యువజన నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద శక్తుల నుండి రాజ్యాంగానికి పొంచి ఉన్న ప్రమాదం

### రాజ్యాంగ రక్షణకు యువతరం నడుం బిగించాలి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి



**నమస్తే భారత్ :-మహబూబాబాద్ :**భారతదేశ ప్రజలందరికీ గుండెకాయ లాంటి భారత రాజ్యాంగానికి మతోన్మాద శక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉందని ఆ రాజ్యాంగమే దేశ సమైక్యత సమగ్రతలను నిలబెడుతుందని ఆ రాజ్యాంగ రక్షణకు యువతరం నడుం బిగించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పిలుపునిచ్చారు శుక్రవారం బేతుల్ గ్రామంలో: 79 ఏళ్ల స్వాతంత్రం రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై కెవిపిఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ స్థాయి సెమినార్ నిర్వహించారు ఆ సంఘం పట్టణ అధ్యక్షులు.గద్దపాటి సంతోష్.అధ్యక్షతన వహించగా ప్రధాన వక్తగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి ప్రసంగించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 110 దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి విభిన్న వైవిధ్యాలు కలిగిన దేశంలో ప్రజలందరికీ ఒకే తాటిపైన నిలబెట్టడానికి కులం మతం భాష ప్రాంతం అతీతంగా ప్రజలందరికీ సమాన హక్కులు ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించాలని ఆయన అన్నారు ప్రాచీన మనువాద సంస్కృతి సైదాంతిక భూమిక కలిగి ఉన్న ఆర్ఎస్ఎస్ కను సన్నల్లో బిజెపి రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి అంబేద్కర్ ఆలోచనను తుద ముట్టించడానికి కుట్రలు కుతంత్రాలు చేస్తుందని సామాజిక శక్తులు అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు చట్టం ముందు అందరు సమానులేనని భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 పేర్కొన్నదని చెప్పారు భారత రాజ్యాంగం భారతీయులందరికీ అర్థమయ్యే రోజు రావాలన్నారు కేవలం న్యాయ శాస్త్ర విద్యార్థులు న్యాయవాదులకు మాత్రమే రాజ్యాంగం అర్థం కావడం ద్వారా దేశ ప్రజలందరూ మత చాందస మూడవ విశ్వాసాల మాటల జీవించాల్సి వస్తుందన్నారు గత రాజ్యాలన్నీ చీకటి రాజ్యాలు అయితే భారత రాజ్యాంగం సర్వసత్తాక గణతంత్ర సౌమ్యవాద సోషలిస్టు భావాలను అంతరించిందని చెప్పారు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొస్తున్న ఆర్ఎస్ఎస్ బిజెపి అట్టడుగు వర్గాల హక్కులను కాలరాస్తుందన్నారు ప్రశ్నిస్తే నేరంగా భావిస్తున్న రోజులని ప్రశ్నించడం మేధావులైన అనేక మందిని మేధావులని 11 ఏళ్ల కాలంలో సంఘ పరివార్ శక్తులు పొట్టన పెట్టుకున్నాయని చెప్పారు మతాన్ని దేవుడిని రాజకీయాలతో నిమిత్తం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా బిజెపి ఎంఐఎం పబ్బం గడుపుకుంటున్నాయని తద్వారా ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు దేశ సమాఖ్యత సమగ్రతల కోసం లౌకిక విలువల కోసం నేటి యువతరం కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు రాజ్యాంగం మౌలిక పునాదులుగా ఉన్న ప్రజాస్వామ్యం ఫెడరలిజం సామాజిక న్యాయం లౌకిక తత్వం నాలుగు మూల స్తంభాలను కాపాడుకోవాలని అన్నారు చరిత్ర పాఠ్యాంశాల్లో భగత్ సింగ్ అంబేద్కర్ వంటి మహనీయుల చరిత్రను చెడిపేసే విధంగా ఎన్సీఈఆర్టీ నుంచి తొలగిస్తుందనీ ప్రస్తుత దేశానికి మతోన్మాద గండం పొంచి ఉందని రాజ్యసభ స్థానాల్లో రిజర్వేషన్లతో పాటు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని తద్వారా సామాజిక న్యాయానికి బాటలు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు చీపిరి యాకయ్య పట్టణ కార్యదర్శి మందుల మహేందర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దుడ్డేల మహేష్ ఎస్కే ఖాదర్ బాబా సూదినబోయిన వెంకన్న ఏర్పుల ప్రశాంత్ కిన్నెర ముత్తయ్య ఎస్కే ఇమ్రాన్ డి సలీం పాల్వాయి పీరయ్య మోటుపల్లి వెంకన్న భేతమల్ల వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్ పట్టణంలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్15:** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు షాద్ నగర్ పట్టణంలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్ ప్రాంగణం దేశభక్తి జ్వాలలతో కళకళలాడింది.ప్రధానోపాధ్యాయురాల శ్రీమతి తులసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహభరితంగా జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంలో, లడఖ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో వీరమరణం పొందిన కొందుర్గ్ మండలం, తిరుమలిదేవినిపల్లి గ్రామానికి చెందిన నాయక్ నీరటి చంద్రశేఖర్ తల్లి, సతీమణి శ్రీమతి లాస్య ని ప్రత్యేక అతిథిగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటికలతో ప్రేక్షకులను అలరించగా, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ గాథలను స్మరించుకుంటూ ప్రేరణాత్మక ప్రసంగాలు వినిపించాయి. సభ అంతా "వందేమాతరం", "జైహింద్" నినాదాలతో మారుమోగింది.చివరగా ప్రధానోపాధ్యాయురాలు తులసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మనకు లభించిన స్వాతంత్ర్యాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత. విద్యార్థులు క్రమ శిక్షణ, కృషి, సేవా భావంతో దేశ అభివృద్ధికి తోడ్పడాలి" అని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగఫలం మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం మహాత్మా గాంధీ నాయకత్వంలో సాగిన పోరు బాటలో నేల కొరిగిన అమరులకు నివాళి అర్పిస్తూ 79 వ భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు















## రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...

**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు -15)** బ్రిటీష్ పాలన నుంచి విముక్తి కోసం స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన వేలాది మంది అమరుల త్యాగఫలం మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం. మహాత్మా గాంధీ నాయకత్వంలో సాగిన పోరు బాటలో నేల కొరిగిన అమరులకు నివాళి అర్పిస్తూ 79 వ భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు నా తెలంగాణ కోటి రత్నాల వీణ అలాగే నా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీ రాముడు సీతమ్మ తల్లితో కలిసి త్రేతాయుగంలో నడయాడిన పుణ్య భూమి సిరులు తల్లి సింగరేణి పుట్టినిల్లు జాతికి వెలుగులు అందించే పాల్వంచ కే టీ పీ ఎస్ దేశ శాస్త్ర సాంకేతిక రంగాల్లో కీలకమైన హెవీ వాటర్ ప్లాంట దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన ఐ.టీ.సీ పేపర్ కర్మాగారం గోదారమ్మ కిన్నెరసాని పరవళ్ళతో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అత్యధిక అటవీ విస్తీర్ణంతో దేశ మూల వాసులైన ఆదివాసులు ఉన్న జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పారిశ్రామికంగా మాంచెస్టర్ ఆఫ్ తెలంగాణ గా ఏకో టూరిజం కేరాఫ్ గా నిలిచింది భద్రాద్రి కొత్తగూడెం. 1969 తొలి తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊది రణం చేసిన వీర భూమి.కాంగ్రెస్ ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో భద్రాద్రి కొత్తగూడెం అభివృద్ధి ఇలా...ఉమ్మడి ఖమ్మం జిల్లా సశ్య శ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు ను గత ఆగస్ట్ 15 న సీఎం రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. పెండింగ్ పనులు కోసం సవరించిన అంచనాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గోదావరి కృష్ణ నదుల అనుసంధానం గా రాజీవ్ లింక్ కెనాల్ ప్రారంభోత్సవం చేశాం దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెం లో ఏర్పాటు చేశాం.దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి 34 కోట్లు మంజూరు చేశారు.గోదావరి వరదలకు అడ్డుకట్టగా కరకట్ట విస్తరణ పనులు సాగుతున్నాయి. భద్రాచలం వద్ద గోదావరి పై రెండో బ్రిడ్జి ప్రారంభోత్సవం చేశాం పాండురంగాపురం నుంచి మల్కాన్ గిరి వరకు రైల్వే లైన్ మంజూరు కాగా భక్తులు సౌకర్యార్థం సారపాక వరకు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం కొత్తగూడెం నుంచి కిరండోల్ రైల్వే కనెక్టివిటీ తో భద్రాచలం రామాలయం దర్శనముకు వచ్చే భక్తులకు సౌకర్యం తో పాటు ఎకో టూరిజం కు రైల్వే కనెక్టివిటీ కీలకం.ఆదివాసుల చరిత్ర సంస్కృతి నాగరికత సమాజానికి తెలిసేలా ట్రైబల్ మ్యూజియం భద్రాచలం లో ఏర్పాటు కొత్తగూడెం లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఫీజుబిలిటీ రిపోర్ట్ ఆధారంగా వారి సూచనలకు తగ్గట్టుగా భూ సేకరణ చేసి ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు అడుగులు వేస్తున్నాం అశ్వారావు పేట లో కొబ్బరి పరిశోధన కేంద్రం, కొత్తగూడెం లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కి ప్రతిపాదన చేశాం.పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో మాటాడి 2/8 ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు 93 కోట్లతో చేస్తున్నాం.గోదావరి నదిపై ప్రయాణాలు జరిగేలా వాటర్ వేస్ నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుంది. తెలంగాణ గ్రోత్ ఇంజిన్ గా నిలిచిన సిరులు తల్లి సింగరేణి విస్తరణ దిశగా అడుగులు వేస్తున్నాం.ఇందిర సౌర గిరి జల పథకం లో పోడు రైతుల పొలాలకు విద్యుత్ కనెక్షన్లు పోడు భూముల్లో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు బాటలు వేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ ఆయిల్ ఫామ్ హబ్ గా మారింది.గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రగతి మీకు తెలియజేయడానికి చాలా సంతోష పడుతున్నాను.

వ్యవసాయ శాఖ :దేశానికే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తనదైన ముద్ర వేస్తున్నాం. సాగునీటి ప్రాజెక్టులు రైతు భరోసా రైతు భీమా రుణ మాఫీ పథకాలతో రైతు రాజ్యం గా మార్చాం. ఒక లక్షా78 వేల 380 మంది రైతులకు 318 కోట్ల 69 లక్షలు రైతు భరోసా పథకంలో రైతు ఖాతాల్లో జమ చేశాం. రైతు బీమాలో వార్షిక ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తూ ఒక లక్షా 8 వేల 223 రైతులకు భీమా చేయగా మరణించిన 698 రైతు కుటుంబాలకు 5 లక్షల చొప్పున 34 కోట్ల 90 లక్షలు ఆర్థిక సాయం అందించాం. రైతు రుణమాఫీ పథకంలో 63 వేల 614 మంది రైతులకు 455 కోట్ల 33 లక్షలు మూడు విడతల్లో రుణమాఫీ చేయడం జరిగింది.

ఉద్యానశాఖ :ఆయిల్ ఫామ్ కోకో సాగులో యావత్ తెలంగాణ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హబ్ గా మారింది. జిల్లాలో 75 వేల 920 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగులో ఉంది. డ్రిప్ ఇరిగేషన్ లో ఎస్సీ ఎస్టీ రైతులకు వంద శాతం బీసీ మరియు ఇతర రైతులకు 90 శాతం సేద్య పరికరాల పై రాయితీ అందించడం జరుగుతుంది.

మార్కెటింగ్ శాఖ :జిల్లాలోని ఆరు వ్యవసాయ మార్కెట్ ల పరిధిలో 34 వేల 650 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన 19 గోదాములు నిర్మించాం. లక్ష్మీ దేవిపల్లి మార్కెట్ లో పత్తి మిరప కందులు జొన్నలు పెసర్లు కొనుగోళ్లు చేయడం వల్ల రైతులకు ఎంతో మేలుగా మారింది.

సహకార శాఖ :జిల్లాలో 21 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి. 9 వేల 181 మెట్రిక్ టన్నుల ఎరువులు 3168 కిలోల విత్తనాలు పంపిణీ చేశాం.

పౌర సరఫరాల శాఖ :జిల్లాలో 2 లక్షల 76 వేల 57 ఆహార భద్రత కార్డులు 21 వేల 129 అంత్యోదయ కార్డులు ద్వారా 9 లక్షల మూడు వేల 766 మంది లబ్ది పొందుతున్నారు. జిల్లాలో ధాన్యం 157 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం. మహాలక్ష్మీ పథకంలో 500 రూపాయలకు వంట గ్యాస్ ఒక లక్ష 54 వేల 633 మంది లబ్ది దారులకు 6 లక్షల 31 వేల 875 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశాం.

విద్యుత్ శాఖ :పేదలకు గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ పథకంలో ఒక లక్షా 57 వేల 721 మంది వినియోగదారులు ప్రయోజనం పొందుతున్నారు. ప్రజలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించేందుకు కొత్త సబ్ స్టేషన్ లు 33 కేవీ లైన్ లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

భూ భారతి చట్టం:భూ రికార్డులు పారదర్శకంగా అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా భూ భారతి చట్టం అమలు. జిల్లాలో రెవెన్యూ సదస్సులు ద్వారా 78 వేల 278 దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాం.

జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ :ఉపాధి హామీ పథకం లో 134 కోట్ల 19 లక్షల పని దినాలు కల్పన లక్ష్యంగా ఇప్పటి వరకు 23 లక్షల 25 వేల పని దినాలకు 63 కోట్ల 17 లక్షలు వేజెస్ కింద చెల్లించడం జరిగింది.

మహాలక్ష్మి ఉచిత బస్ ప్రయాణం :జిల్లాలో ఇప్పటి వరకు మహిళలు 3 కోట్ల 52 లక్షల ఉచిత ప్రయాణాలు చేశారు. 146 కోట్ల రూపాయలు మహిళల ప్రయాణాలకు ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించింది

ఇందిరమ్మ ఇళ్లు :పేదలు ఆత్మ గౌరవంతో జీవించేలా ప్రతి నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 20 వేల 282 ఇళ్లు లబ్ది దారులకు అందజేయబడ్డాయి.

పరిశ్రమల శాఖ :టీజీ ఐపాస్ ద్వారా 23 పరిశ్రమలకు అనుబంధ శాఖల ద్వారా 68 అనుమతులు మంజూరు చేశాం. టీ ఐడియా రాయితీ పథకంలో 38 యూనిట్లకు కోటి 47 లక్షలు సబ్సిడీ మంజూరు చేశాం.

ఆసరా పింఛన్లు :జిల్లాలో ఒక లక్షా 15 వేల 204 మందికి ప్రతి నెలా 25 కోట్ల 97 లక్షల రూపాయలు పింఛను చెల్లిస్తున్నాం.

స్త్రీ నిధి :మహిళలు ఆర్థిక స్వావలంబన కోసం స్త్రీ నిధి రుణాలు జిల్లాలో 180 మహిళా స్వయం సంఘాలకు 25 కోట్ల 22 లక్షలు మంజూరు చేశాం. మహిళలకు సూక్ష్మ రుణ వ్యాపారాల కింద 448 యూనిట్లకు గాను 9 కోట్ల 43 లక్షలు రూపాయలు మంజూరు చేయడం జరిగింది.

ఎస్సీ అభివృధి శాఖ :జిల్లాలో ఒక వెయ్యి 715 మంది విద్యార్థులకు 3 కోట్ల 20 లక్షల 91 వేలు ఫీజు రీ ఇంబర్స్మెంట్ చేశాం.

వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ :ఈ శాఖలో 12 బాలురు ఐదు బాలికల వసతి గృహాలు ఉన్నాయి. ఒక వెయ్యి 206 మంది విద్యార్థులకు వసతి సౌకర్యం. 901 మంది విద్యార్థులకు 45 లక్షల 9 వేల 550 రూపాయలు ఉపకార వేతనాలు మంజూరు చేశాం. 672 మంది విద్యార్థులకు కోటి 14 లక్షలు రీ ఇంబర్స్మెంట్ చేశాం.

గిరిజ సంక్షేమ శాఖ :306 గిరిజన ఆశ్రమ వసతి గృహాల్లో 23 వేల మంది విద్యార్థులు ఉన్నారు. 3 కోట్ల 33 లక్షలు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లు కోసం ఖర్చు చేయడం జరిగింది. జిల్లాలో 199 గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేయగా 39 కోట్ల 80 లక్షలతో పనులు చేపట్టడం జరిగింది.

విద్యా శాఖ :జిల్లాలో 1673 పాఠశాలల్లో లక్షా 44 వేల 796 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారు.1316 పాఠశాల విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి రెండు జతల చొప్పున ఏకరూప దుస్తులు పంపిణీ చేశాం.

వైద్య ఆరోగ్య శాఖ :జిల్లాలో ఆరోగ్య శ్రీ పథకంలో 7 కోట్ల 97 లక్షల రూపాయలు విలువైన వైద్య సేవలు 3 వేల 241 మంది సద్వినియోగం చేసుకున్నారు.

రోడ్లు మరియు భవనాలు శాఖ :జిల్లాలో 1617 కిలోమీటర్ల రహదారులు ఉన్నాయి. 130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల పనులు పురోగతిలో ఉన్నాయి.

మహిళా శిశు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ:జిల్లాలో 11 ప్రాజెక్ట్ ల పరిధిలో 2 వేల 61 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి పౌష్టికాహార పథకంలో 30 వేల మంది చిన్నారులకు బాలామృతం నెలలో 16 రోజులు గుడ్లు అందిస్తున్నాం.

మైనార్టీ సంక్షేమ శాఖ :జిల్లాలో 6 గురుకుల పాఠశాలల్లో 5 వేల 237 మంది విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన చేస్తున్నాం.1255 మంది విద్యార్థులకు కోటి 27 లక్షలు 76 వేలు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు మంజూరు చేశాం. షాది ముబారక్ పథకంలో. 63 మందికి 64 లక్షలు మంజూరు చేశాం.

మన జిల్లా సమగ్ర అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి గౌరవ పార్లమెంట్ శాసనమండలి శాసన సభ్యులకు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు జిల్లా ప్రజలకు అధికార యంత్రాంగానికి పాత్రికేయులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న ఈ శుభవేళ మీ అందరికీ మరొక్క సారి హృదయ పూర్వక శుభాకాంక్షలు. మీ తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖామాత్యులు.

# జెండా వందనంతో పాటు సేవా కార్యక్రమాలు - పేపర్ శ్రీనివాస్

### గిరిజన తండాలో వెలుగులు నింపిన స్వాతంత్ర దినోత్సవం



**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్15:** రాజకీయాలకతీతంగా ఎన్నో సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన షాద్నగర్ నియోజకవర్గ జనసేవకుడు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) మఫీషియల్ జర్నలిస్టు కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ అలియాస్ పేపర్ శ్రీను, స్వాతంత్ర దినోత్సవాన్ని సేవామూర్తిగా జరుపుకున్నారు. ఫరూక్నగర్ మండలంలోని బూరుగుగడ్డ తండాలో విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయడంతో పాటు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించారు. అదేవిధంగా ఫరూక్నగర్, కొత్తూరు, కేశంపేట, కొందుర్గు మండలాల్లో వివిధ రూపాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మనసులు గెలుచుకున్నారు.ప్రజా సమస్యలను పరిష్కరించడంలో, పేదలకు తోడుగా నిలబడడంలో ఎల్లప్పుడూ ముందుండే పేపర్ శ్రీను, మరోసారి సేవా మార్గంలో అడుగులు వేయడం స్థానికుల ప్రశంసలుఅందుకుంటోంది.

## షాద్ నగర్ డివిజన్ లో జాతీయ పతాకావిష్కరణ

### డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి



**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 15 :** షాద్ నగర్ డివిజన్ ఆఫీసులో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి విజయలక్ష్మి జాతీయ పతాకావిష్కరణ గావించారు. స్వాతంత్ర దినోత్సవం గురించి డాక్టర్ విజయలక్ష్మి డిప్యూటీ స్టాఫ్ కి మరియు పి.పి.యూనిట్ స్టాఫ్ కి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారి డాక్టర్ జగదీష్, హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు , హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్వైజర్లు అమృత, సువర్ణ ఏఎన్ఎంలు సువర్ణ, పి.పి యూనిట్ స్టాఫ్ నర్స్ వినీత, ఏఎన్ఎంలు సుందరి, స్వప్న మరియు ఆఫీస్ స్టాఫ్ గౌస్, రవికుమార్, లింగం మరియు ఆశాలు పాల్గొన్నారు.

## పోలీసులకు ఉత్తమ, సేవ పతకాలు, ప్రశంస పత్రాలు పొందిన వారిని అభినందించిన: జిల్లా ఎస్పీ



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన పోలీసులకు ఉత్తమ సేవా, సేవా పథకాలు రావడం జరిగింది వారు నారాయణపేట జిల్లాలో ఏడు మంది పోలీసులు సేవ పథకాలను వరించారు వారు: హెడ్ కానిస్టేబుల్ కే. చంద్రప్ప (స్పెషల్ బ్రాంచ్) కు ఉత్తమ సేవా పతకం వచ్చింది. అలాగే బి. అంజయ్య ఏఎస్ఐ (నారాయణపేట టౌన్), రామచంద్రయ్య హెడ్ కానిస్టేబుల్ (మక్తల్ పిఎస్), వి కురుమయ్య హెడ్ కానిస్టేబుల్ (నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్) అలాగే ముగ్గురు ఆర్మ్ డ్ రిజర్వు హెడ్ కానిస్టేబుల్స్ కే. కృష్ణయ్య, ఆర్. శ్రీనివాస్, బి. నర్సయ్య లకు సేవా పతకాలు వరించాయి.అలాగే జిల్లా వ్యాప్తంగా 26 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి పోలీస్ శాఖలో ఉత్తమ సేవలందించినందుకు ప్రశంసా పత్రాలను ఎంపికైనా పోలీసులకు పోలీసు పరేడ్ మైదానంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ ఎస్పీ, ఎమ్మెల్యే, చేతుల మీదుగా అందుకున్నారు. వారిని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ అభినందించి. శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో మున్ముందు ప్రజలకు మంచి సేవలు అందించాలని ఎస్పీ తెలిపారు.

## మేడారం కు వచ్చే బస్సు లు పెంచాలి

### తుడుం దెబ్బ ములుగు డివిజన్ ప్రధాన కార్యదర్శి కొప్పుల జగన్ డిమాండ్




ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మ దేవస్థానం దర్శనం కోసం ప్రతి రోజు వేలాది భక్తులు వస్తున్నారు అని అందుకే మేడారం కు బస్సు సర్వీస్ లు పెంచాలి అని తుడుం దెబ్బ ములుగు డివిజన్ ప్రధాన కార్య దర్శి కొప్పుల జగన్ డిమాండ్ చేశారు జాతర సమయంలో కొన్ని వేల కోట్ల రూపాయలు లాభం లు పొందిన ప్రభుత్వం మేడారం కు బస్సు ల సంఖ్య ఎందుకు పెంచడం లేదో చెప్పాలి అని డిమాండ్ చేశారు ప్రతి అర గంట కు ఒక బస్సు ఉండాలి అని, మేడారం నుండి భద్రాచలం, హైదరాబాద్, ఆదిలాబాద్, చతీష్ గడ్ కు ప్రత్యేక బస్సు లు నడపాలి అని డిమాండ్ చేశారు మేడారం, ఊరట్టం స్థూపం దగ్గర బస్సు స్టాండ్ లు నిర్మించాలని డిమాండ్ చేశారు

## కన్నయిగూడెం మండల కమిటీ ఆదివాసీ సేవకులు అందరు కలసి భారత దేశ స్వాతంత్ర దినోత్సవన్ని అద్భుతంగా జరుపుకొన్నారు



**కన్నాయిగూడెం న్యూస్** ఈరోజు కన్నాయి గూడెం మండలంలోని గుట్టల గంగారము లో కన్నయిగూడెం మండల కమిటీ ఆదివాసీ సేవకులు అందరు కలసి భారత దేశ స్వాతంత్ర దినోత్సవన్ని అద్భుతంగా జరుపుకొన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రసిడెంట్. పాస్టర్ బోయజు గారు వైస్ ప్రసిడెంట్ పాస్టర్ అశోక్ గారు అలాగే సీనియర్ దైవజనులు పాస్టర్ నాగరాజు(ఇమ్మానుయేల్ )మరియు పాస్టర్ మధు. శాంసన్ గారు ట్రేజరర్. పాస్టర్ మహేందర్ గారు మరియు గుట్టల గంగారము స్థానిక పాస్టర్ జాన్ పాల్ గారు పాస్టర్ విక్టర్ పౌల్ గారు మరియు మండల సేవకులు అందరు హాజరుఅయి 79వ స్వాతంత్ర దినోత్సవన్ని భారీ ఎత్తుగా జరుపుకొన్నారు ఈ కార్యక్రమంలో పాస్టర్ నాగరాజు గారు అలాగె పాస్టర్ శాంసన్ గారు పాస్టర్ విక్టర్ పౌల్ గారు సహోదరుడు ప్రేమ్ రాజు గారు 79వ స్వాతంత్ర దినోత్సవం గురించి మహాత్మా గాంధీ గురించి శుభాచంద్రబోస్ జాన్సీ లక్ష్మి భాయ్ మన దేశానికీ స్వాతంత్ర దినోత్సవం గురించి మాట్లాడి మన భారత దేశ సంకృతి గురించి మాట్లాడి మన దేశం లౌకిక రాజ్యం అని దేశ పౌరులుగా వున్నా ప్రతి భారతీయులు దేశాన్ని రాజ్యాంగన్ని గౌరవించి నడుచు కోవాలని కుల మత బేధం లేకుండ కలిసి మెలచి ఉండాలని తెలియ జేశారు హాజరు ఐనా సేవకులు. పాస్టర్ రమేష్ గారు పాస్టర్ కె శాంసన్ గారు పాస్టర్ అబ్రాహాము గారు మరియు సతీష్ గారు పాల్గొన్నారు

# జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**79 వ స్వాతంత్ర దినోత్సవం ను పురస్కరించుకుని నారాయణపేట జిల్లా ప్రజలకు, మరియు జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్పీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు.ఈ సందర్భంగా ఎస్పీ. మాట్లాడుతూ.నాడు ఎందరో త్యాగధనుల పలితం, నేడు దేశ ప్రజలంతా స్వేచ్ఛ వాయువులు పిలుస్తూ స్వతంత్ర దినోత్సవం. జరుపుకుంటున్నామని కావున వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ వారి త్యాగ ఫలం ద్వారా మనం ఈరోజు ఎంతో స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నాం అని వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తమ వంతు బాధ్యతగా దేశ సేవ కొరకు పాటుపడాలని ఎస్పీ. తెలిపారు. జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అందరు బాగా పని చేస్తున్నారని, అదే ఉత్సాహంతో మరింత బాగా పనిచేసి జిల్లా పోలీసు శాఖ కు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. తెలంగాణ పోలీసులు దేశం లోనే అత్యంత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీసు వ్యవస్థ గా మంచి గుర్తింపు ఉంది దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు సాంకేతికతను అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి బాధ్యత తో సక్రమంగా విధులు నిర్వర్తించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. ప్రజల్లో పోలీసులు మమేకమై విధులు నిర్వర్తించి ప్రజలకు మంచి సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి యం.డి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ ఎన్ లింగయ్య, సీఐ శివశంకర్, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, సైదులు,ఆర్ ఐ నరసింహ,ఎస్ ఐ లు, డిపిఓ స్టాప్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు జెండా ఆవిష్కరించిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్

**నమస్తే భారత్ ప్రతినిధి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ప్రశాంత్ ఆగస్టు-15)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ యొక్క కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ హాజరై జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహనీయులు త్యాగ ఫలితంగా ఈరోజు మనం స్వాతంత్రం సాధించుకోవడం జరిగిందని. భారతదేశమంతటా ఒక గొప్ప పండగలగా కుల మాతలకు పార్టీలకతీతంగా ఈ స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయులను గుర్తించుకొని ఈ యొక్క జెండా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని. అందరు కూడా ఆ మహనీయులు చూపిన మార్గంలోనే సత్ప్రవర్తనతో న్యాయమైన మార్గంలో జీవితంలో ముందుకు పోవాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ సందర్భంగా రామవరం కాంగ్రెస్ కమిటీ వారు నూతనంగా కొత్తగూడెం ఏరియా వెంకటేష్ గని ప్రాజెక్ట్ సెక్రటరీగా ఎన్నికైన జెట్టి మోహన్ కు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు హర్సింగ్ జానీ పాషా హుస్సేన్ భాయ్ బాబురావుమల్లారపు కొమరయ్య,నారాయణ పురుషోత్తం పేంటీ రెడ్డి శ్రీనివాస్ లాల్ మొహమ్మద్ నాగేశ్వరరావు నజీర్ రాజ్ ,గౌస్ ,కుమార్ ,రాజేశ్వర్





రావు,సకినాల సమ్మయ్య,పోషం శ్రీనివాస్ బబ్బులు ,పవన్,ఈశ్వర్,నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు







**నమస్తే భారత్ ప్రతినిధి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ప్రశాంత్ ఆగస్టు 15)** బి 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ఏరియాలోని లిమైన్స్, ఓపెన్ కాస్ట్ లలో మరియు డిపార్ట్మెంట్స్ ల యందు, అలాగే ఆనందగని, రుద్రంపూర్, గౌతమ్ పూర్, రామవరం, కాలనీలలో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఐఎన్టియుసి నాయకులు పాల్గొని, జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది, సత్తుపల్లి జే.వి ఆర్,ఓ.సి.పి, కిష్టారం ఓ.సి.పి, సి.హెచ్. పి,లలో ఫిట్ కార్యదర్శిల ఆధ్వర్యం లో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది, అనంతరం జీఎం ఆఫీస్ నందు జాతీయ జెండా ఆవిష్కరనలో పాల్గొని, అనంతరం జయశంకర్ గ్రౌండ్లో జరిగే, ఉత్తమ ఉద్యోగుల సన్మానం, స్కూల్ పిల్లల సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్కే గౌస్, బ్రాంచ్ మరియు సెంట్రల్ కమిటీ మెంబర్స్, సకినాల సమ్మయ్య,, ఎం.కొమర య్య, పోశం శ్రీనివాస్, తీగల క్రాంతి కుమార్, ఫిట్ కార్యదర్శిలు గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష,కె.నటరా జ్, సిహెచ్.సాగర్, డి. శంకర్ బాబు, ఈ. మోహన్ రెడ్డి, గాజి బాలాజీ, ఎం రామారావు, పి. నాగేశ్వం రావు, ఐఎన్టీయూసీ నాయకులు ఈశ్వర్,నరసింహారావు, వెంకట్రావు,ఎస్కే రియాజ్,టిఆర్ఎస్ రాజు, రాజయ్య, సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు, చిన్ని, వెంకటేశ్వర్లు,భరత్ , అచ్చునాగరాజు ,మల్లికార్జున్ ,చరణ్, కొలిపాక సత్యనారాయణ, అబ్బులు, సుబ్బారెడ్డి, డాక్టర్ కరుణాకర్, కాంపల్లి శ్రీనివాస్ చందులా ల్, హరియా,జానీ పాష, కొమరయ్య, మోహ న్, శంకర్, రవీందర్, ఈశ్వర్ , హైదర్ , రాంసింగ్ ,రెడ్డి ,నర్సింహారావు నాయకులు, కార్యకర్తలు, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు. ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అందరికీ శు భాకాంక్షలు తెలిపారు .నాయకులు, సెంట్రల్ కమిటీ నాయకు లు, బ్రాంచ్ కమిటీ నాయకులు, ఫిట్ సెక్రెటరీలు, అన్ని కమిటీ నాయకులు కార్యకర్తలు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# షాద్ నగర్ లో ఘనంగా జెండా పండగ..

### ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 15:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ?స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆర్డీఓ సరిత, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బన్సిలాల్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సునీత రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఉద్యమ నేతలు, నాయకులు, పట్టణ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో వచ్చారు. అదేవిధంగా మరికొంత మంది చిన్నారులు సహితం వచ్చి జెండా






అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు నేతలు నోట్ బుక్స్, పెన్నులు, మిఠాయిలు అందజేశారు. రెవెన్యూ, ఆర్డీఓ, ఏసీపీ కార్యాలయాల వద్ద పోలీసుల గౌరవ వందనాన్ని అధికారులు స్వీకరించారు. ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో జెండా ఆవిష్కరణ అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ... దేశ స్వతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ఆయన కొనియాడారు. ప్రతి ఒక్కరూ సమానత్వంతో జీవిస్తూ, సమ సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని కోరారు. స్వాతంత్ర్యం అనేది కేవలం ఒక రోజు వేడుక కాదని, తరతరాలు గుర్తుంచుకోవాల్సిన అమూల్యమైన వారసత్వం అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, నిస్వార్థ సేవలే ఈ దేశానికి పునాదులని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, మన దేశాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేద్దామని ఆయన అన్నారు. ?ఈ వేడుకల్లో పోరాట యోధులు నాగిళ్ల గోపాల్ గుప్తా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, సీనియర్ నేతలు అగనూరు విశ్వం, చెంది తిరుపతిరెడ్డి, ఎండి ఇబ్రహీం, రఘు, బస్వం, మాజీ జెడ్పిటిసి వెంకట్రాంరెడ్డి, పట్టణ ప్రముఖులు, నాయకులు, అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శనివారం,
ఆగష్టు 16, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# దేశ భక్తి అంటే ఏమిటో చూయించిన మహదేవ్ (భాను)

**శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు. ఆ పరమేశ్వరుడి అనుగ్రహం సంకల్పం తోనే పూజ.**

**మహాదేవ్ (భాను)**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్15:** 79 వ స్వాత్రంత దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ పండితులు మహదేవ్ (భాను) అయ్య కిషన్ నగర్ గ్రామంలో నెలకొన్న శివాలయంలో శివునికి అభిషేక పూజాది కార్యక్రమాలు నిర్వహించి శివ లింగానికి జాతీయ పతాకంతో అలంకరించి తన దేశ భక్తిని చాటుకున్నారు.. దేవుడ్ని దేశ జాతీయ జెండా తో అలంకరించి దేశం ప్రజలు సుభిక్షంగా ఉండాలని పూజలు చేయటం అక్కడి భక్తులను అభుర పరిచింది. ఈ సందర్భంగా మహదేవ్ (భాను) అయ్య మాట్లాడుతూ భారతీయులందరికి శుభాకాంక్షలు తెలుపుతూ, శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అని ఆ పరమేశ్వరుడి అనుగ్రహం సంకల్పం తోనే పూజ చేసాను అన్నారు. దేశంలో ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, ఆ లయకారుడు అయిన శివుడ్ని వేడుకున్నాను అన్నారు.. ఏమైనా దేశ భక్తి అంటే ఇదేకదా.

# ఘనంగా కొండన్నగూడ గ్రామంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్**





**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 15:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్నగర్ మండల కొండన్నగూడ గ్రామం లో 79 వ స్వతంత్ర దినోత్సవం కన్నుల పండుగగా స్వతంత్ర దినోత్సవం వేడుకల్లో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ యువతరం బాగుండాలి అంటే నేటితరం విద్యా ఉద్యోగం క్రమశిక్షణ బావ బేధాలు మనుషుల మధ్య మనుగడలను గుర్తుంచుకొని నడవాలి పెద్దలపట్ల గౌరవం తల్లిదండ్రుల పట్ల విలువ పెంచుకోవాలి మద్యం మత్తు పదార్థాలకు దూర ంగా ఉండాలి నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చి చూపించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో తన వంతు బాధ్యతగా స్కూల్ విద్యార్థులకు షూలు సాక్షులు అందజేసిన కుమ్మరి బ్రహ్మయ్య, విద్యార్థులకు శూలు సాక్షులు అందజేసినందుకు శాలువతో సత్కరించి అభినందించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదయ్య,దుర్గయ్య,జర్నలిస్ట్,శ్రవణ్ గౌడ్,విలేజ్ సెక్రటరీ నాగమణి,మాజీ సర్పంచులు,మాజీ ఉపసర్పంచ్లు,మాజీ వార్డ్ మెంబర్స్,మరియు యువత గ్రామస్తులు పాల్గొన్నారు.

# శంషాబాద్ రాక్ వెల్ ఇంటర్నేషనల్ స్కూల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నమస్తే భారత్ శంషాబాద్ ఆగస్టు 15** :శంషాబాద్లోని రాక్ వెల్ ఇంటర్నేషనల్ స్కూల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షుడు శ్రీ కందకట్ల సిద్దు రెడ్డి గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యక్షుడు ఇంద్ర సేన, కార్తీక్ రెడ్డి, సరిత రెడ్డి, రోహిత్ రెడ్డి, ప్రిన్సిపాల్ మరియు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకొని వారికి నివాళులు అర్పించారు.

# విద్యార్థులకు షూస్ పంపిణీ



**నమస్తే భారత్ కురవి :** కురవి మండలం, తట్టుపల్లిలో స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ నివాసి నరసింగం సత్యం కుమారు డు రమేష్ ఇటీవల తెలంగాణ స్టేట్ పోలీస్ కొలువు సాధించాడు. తను చదువుకున్న రోజులను గుర్తు చేసుకొని పాఠశాలలో ఎన్నో తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుం టూ, పాఠశాలలో విద్యని అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులందరికీ సుమారు 20వేలు ఖర్చు చేసి షూస్ ని అందించడం జరిగింది. పోలీసు ఉద్యోగం సాధించి గ్రామ పెద్దల ముందు మాట్లాడుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది ఒక విజయం సాధించాలంటే ఎన్నో అవమానాలని,హేళనలను,అతి ముఖ్యంగా పేదరికం లాంటి ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, మనం చదువుకునే పాఠాలలో పరీక్షలు ఎలానో, జీవితంలోనూ ఇలాంటి పరీక్షలు ఎన్నో ఉంటాయి వాటిని చూసి మనం భయపడకుండా ముందుకు సాగినప్పుడే విజయాన్ని సాధించగలం,మన సంకల్పం దృఢంగా ఉండాలి,పుట్టుక మాత్రమే తల్లిదండ్రులు ఇస్తారు, తర్వాత ఉన్నతమైన జీవితాన్ని మనమే కష్టపడి చదివి నిర్మించుకోవాలి అని విద్యార్థిని, విద్యార్థులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు,గ్రామ అధికారులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# యూనిక్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 15:** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు షాద్ నగర్ పట్టణ లోని యూనిక్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని యూనిక్ స్కూల్ ప్రిన్సిపల్ నరేధర్ ముప్పన్నెల జెండాను ఎగరవేశారు. అనంతరం విద్యార్థులు అందరూ జాతీయ గీతం ఆలాపనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం స్వాతంత్ర సమరయోధుల జయ జయ నినాదాలతో మార్మోగుతూ, స్వాతంత్రం సిద్ధించడానికి తమ ప్రాణాలను అర్పించిన ఎందరో స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. అనంతరము యూనిక్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఏర్పాటు చేసిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బృందం, తదితరులు పాల్గొన్నారు.

# శతాబ్దాల పోరాట ఫలితమే భారతదేశ స్వాతంత్ర ఫలం

**మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**
**షాద్ నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**
**పట్టణంలోని పలు ప్రాంతాలలో జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**







**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్15:** శతాబ్దాల పాటు పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని, ఎందరో త్యాగాల ఫలితంగా స్వాతంత్రం వరించిందని, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, గాంధీజీ వంటి స్వాతంత్ర్య సమరయోధుల పాత్ర వెలకట్టలేనిదని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని పలు ప్రాంతాలలో జాతీయ జెండాలను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించిన అనంతరం మాట్లాడారు. బ్రిటిష్ పాలనలో ఆనాడు యేండ్ల తరబడి దేశ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రాణాలకు తెగించి ఆంగ్లేయులపై పోరాటం చేసి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామనే విషయాన్ని గుర్తు చేశారు. పోరాట, త్యాగాల మీద ఏర్పడిన భారతదేశం నేడు ప్రపంచంలోని అన్ని దేశాలతో పోటీ పడుతున్నదని అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో మన దేశం అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదుగుతుందని చెప్పారు. మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, సంపూర్ణ స్వేచ్ఛతో ఇక్కడి ప్రజల జీవన విధానం ఉండడం మన దేశ గొప్పతనం అని అభిప్రాయపడ్డారు. ఆయా ప్రాంతాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తో పాటు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మన్నె కవిత నారాయణ, పీఏసిఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, సీనియర్ నాయకులు ఆకుల మల్లేష్, ఆకుల శ్రీశైలం, యాదవ చారి, వేణు, వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# సీపీఐ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ





**( నమస్తే భారత్ శంషాబాద్, ఆగస్టు 15 ):** శంషాబాద్లో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్మికులకు, ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్యపు ప్రభు, జిల్లా నాయకుడు గీలక రాజు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...**

పాలమాకుల జంగయ్య (జిల్లా కార్యదర్శి):లి స్వాతంత్ర్యం కేవలం జెండా ఎగురవేసే సందర్భం మాత్రమే కాదు, ఇది మనం సాధించిన హక్కులను, కార్మికుల శ్రేయస్సును పరిరక్షించుకునేందుకు దోహదపడుతుంది. ఈ సందర్భంగా ప్రజల మధ్య సానుకూల చైతన్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు. లిపానుగంటి పర్వతాలు (రాష్ట్ర సమితి సభ్యుడు):లి కార్మికుల హక్కులు, వారి సంక్షేమం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి వేడుకలో, ప్రతి కార్యక్రమంలో వారి శ్రేయస్సు కోసం ముందుకు సాగడం అవసరమన్నారు. ఈ సందర్భం సంతోషాన్ని, సమాజ భద్రత భావనను పెంచుతుందని చెప్పారు. లిఆర్. యాదగిరి (జిల్లా కార్యవర్గ సభ్యుడు):లి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సామూహిక భాగస్వామ్యం తమ సంఘీభావాన్ని మరింత బలపరుస్తుందని అన్నారు. కార్మికులు, ప్రజలతో తమ సంబంధాలను మరింత దృఢం చేసుకోవడం ముఖ్యమని చెప్పారు. లినర్రగిరి (మండల కార్యదర్శి):లి ప్రతి సంఘటనలో, ప్రతి కార్యక్రమంలో ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యత అని అన్నారు. ఈ వేడుక ద్వారా యువతలో, కార్మికులలో సామాజిక చైతన్యం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్యపు ప్రభు (భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు):లి కార్మికుల శ్రేయస్సుకు దోహదపడే ప్రతి కార్యక్రమం తమకు ప్రేరణ అని అన్నారు. ఈ వేడుకలో పాల్గొని పండ్లను పంపిణీ చేయడం ఒక ముఖ్యమైన దశ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సులభమైన వాతావరణంలో జరిగింది. స్థానిక ప్రజలు, కార్మికులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని సానుకూల స్పందన చూపారు.


# త్యాగధనుల ఆశయాలకనుగుణంగా భారతీయులందరూ దేశ సమైక్యతకు కృషి చేయాలి

**రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**
**కొత్వాల నాయకత్వంలో, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణలు**









**నమస్తే భారత్ ప్రతినిధి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ప్రశాంత్ ఆగస్టు-15)** : బి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన ఎందరో త్యాగధనుల ఆశయాలకనుగుణంగా భారతీయులందరూ దేశ సమైక్యతా, సమగ్రత కోసం కృషి చేయాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, DCMS మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, కొత్వాల నాయకత్వంలో పాల్వంచ పట్టణంలో పలు చోట్ల పతాకావిష్కరణలు జరిపారు. స్థానిక రాజీవ్ గాంధీ మార్కెట్ లో కూరగాయల వ్యాపారుల ఆధ్వర్యంలో, నటరాజ్ సెంటర్ లో హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, దమ్మపేట సెంటర్ లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో, పాత పాల్వంచ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో, పాత పాల్వంచ బొడ్రాయి వద్ద మైనారిటీ కమిటీ ఆధ్వర్యంలో కొత్వాల జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో కొత్వాల మాట్లాడుతూ కుల మతాలకతీతంగా భారతీయులందరూ దేశ ఐక్యతకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ZPTC సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, INTUC జిల్లా అధ్యక్షులు SA జలీల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పెద్దమతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, LDM కోఆర్డినేటర్ బద్ది కిషోర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు SVRK ఆచార్యులు, కందుకూరి రాము, దారా చిరంజీవి, కాపర్తి వెంకటాచారి, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, గంగిరెడ్డి భువనసుందర్ రెడ్డి, ధర్మసోత్ ఉపేంద్ర నాయక్, చింతా నాగరాజు, ఉండేటి శాంతివర్ధన్, సందు ప్రభాకర్, మస్నా శ్రీనివాస్, వాసుమల్ల సుందర్ రావు, గంధం నర్సింహారావు, ఓలపల్లి రాంబాబు, SK పాషా, కటుకూరి శేఖర్, భూసెట్టి సాంబయ్య, కొత్తపల్లి రవి, నందిగామ జయరాజ్, వాసుమల్ల సోమయ్య, చెన్నూరి రాము, అగ్నిమండల భాస్కర్, కృష్ణవేణి, అలెక్స్, యాకుబ్, అజిత్, సత్యనారాయణ, మీసా లింగయ్య, చేరాలు, ఏనుగుల శ్రీను, భూసి శ్రీను, SK కరీం, SK నజీర్, డాక్టర్ మస్తాన్, పాల్గొన్నారు.

# సమాజ శ్రేయస్సుకోసం జర్నలిస్టులు పాటుపడాలి ఎస్పీ

**టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం**
**జిల్లా అధ్యక్షులు కోయిలకొండ నారాయణరెడ్డి**



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టులు నిరంతరం పాటుపడాలని ఎస్పీ యోగేష్ గౌతం సూచించారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో రూపొందించిన యూనియన్ ఐడెంటిటీ కార్డులను ఎస్పీ చేతుల మీదుగా యూనియన్ నాయకులు ఆవిష్కరింపజేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వార్తల విశ్లేషణ ఉండాలన్నారు. జిల్లా అధ్యక్షులు కోయిలకొండ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే తమ యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల పిల్లల ఉచిత విద్య ప్రొసీడింగ్ జారీ చేయించడం జరిగిందని, జర్నలిస్టుల హక్కులు సమస్యల సాధన కోసం తమ యూనియన్ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. ఇలా కేంద్రంలో ప్రెస్ క్లబ్ సాధించిన ఘనత తమ యూనియన్ కే దక్కుతుందన్నారు. త్వరలోనే తమ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులందరికీ ఐడి కార్డులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సంజీవ ప్రకాష్, రాజేష్, నక్క శ్రీనివాస్, రఘు గనప, యాదగిరి ప్రవీణ్, నర్సింలు, శ్రీనివాస్, మహమ్మద్ తఖి, నరసింహ, సులిగం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి టాపర్స్ కు నగదు బహుమతులు



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**నారాయణపేట్ జిల్లా ఉట్కూర్ మండలం బిజ్వార్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గత సంవత్సరం పదవ తరగతి టాపర్స్ కు రైస్మిల్ హన్మిరెడ్డి 5000,మీదిగేరి కనకప్ప జ్ఞాపకార్థం 2500, సప్పటి తిమ్మప్ప జ్ఞాపకార్థం 2500 మొత్తం 10,000 రూపాయలను మొదటి టాపర్ డి. కల్పనకు 5000 ,రెండవ టాపర్ జట్రం శ్రీనివాస్ కు 2500,మూడవ టాపర్ ఎల్.అరుణ్ కు 2500 నగదు బహుమతులను పాఠశాల హెచ్ యం. కిషోర్ కుమార్,హన్మిరెడ్డి,రమేష్,నరేష్ చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు హాజరైన జువ్వాడి నరసింహారావు



**హైదరాబాద్ ప్రతినిధి:- జగిత్యాల జిల్లా కోరుట్ల ఆగస్టు 15**

ఎందరో మహానుభావులు దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మన ప్రెస్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్, తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్, హాజరయ్యారు.. మన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శుల కోరిక మేరకు జువ్వాడి నరసింగ రావు జెండా ఆవిష్కరణ చేసి మన ప్రెస్ క్లబ్ పాత్రికేయులకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జాతీయ గీతాలాపన చేసిన ప్రభుత్వ గడి పాఠశాల చిన్నారులకు జువ్వాడి నరసింగ రావు మన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఉరుమడ్ల శ్రీనివాస్ కత్తిరాజ్ శంకర్ లు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం పిలవగానే వచ్చిన నాయకులకు పాత్రికేయులకు ఆత్మీయులు అందరికీ మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మిఠాయిలు తినిపించి ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో కోరుట్ల ప్రెస్ క్లబ్ బ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, సీనియర్ పాత్రికేయులు గోడికె రాజు, చవుల నవీన్, వంగ ప్రభాకర్, మా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలువేరి లక్ష్మీరాజమ్,, ప్రధాన కార్యదర్శి పెడిమల్ల రాజు, మిట్టపల్లి వెంకటరమణ, అలీ, మన ప్రెస్ క్లబ్ సలహాదారులు శోభన్ రావు ఉపాధ్యక్షులు సైదుగంగాధర్, గిన్నెల శ్రీకాంత్, బద్రి సుజన్ కుమార్, బచ్చు వంశీకృష్ణ, వన తరపుల సంజీవ్, చిట్యాల గంగాధర్, జంగిలి గంగ నరసయ్య, జాగిలం కరుణాకర్, దయా మదన్ ,రాధాకృష్ణ, గుడిసె కోటేష్ ,కట్టెకోల సురేష్, కోడూరి ప్రేమ్, వెంకట్ రెడ్డి భార్గవ్, శేఖర్,పోలీస్ నజర్ న్యూస్ సీఈఓ షేక్ రహీమ్ పర్వేజ్ తదితరులున్నారు.





# శరవేగంగా ఖైరతాబాద్ గణపతి పనులు



**ఖైరతాబాద్(హైదరాబాద్):** గణపతి ఉత్సవాలకు మరో 15 రోజులు మాత్రమే ఉండడంతో ఖైరతాబాద్ భారీ గణపతి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం గణపతి ఫినిషింగ్ పనులు జరుగుతుండగా అవి పూర్తి కాగానే ఆర్టిస్టులు రంగులద్దే పనులు ప్రారంభించనున్నారు. ఈసారి ఖైరతాబాద్ గణపయ్య శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా భక్తుల కుదర్శనమివ్వనున్నాడు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో శాంతమూర్తిగా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల త్రిశక్తి సమేతుడిగా రూపుదిద్దుకుంటున్నాడు. గణపయ్యకు ఇరువైపులా ఉండేలా పూరి జగన్నాథుడు సుభద్ర, బలరాముడి సహా లక్ష్మీ సమేత హయగ్రీవస్వామి, ఖైరతాబాద్ గ్రామ దేవతగా పిలువబడే గజ్జెలమ్మ అమ్మవారిని తీర్చిదిద్దుతున్నారు. అయితే, ఇప్పటికే పెద్ద ఎత్తున సందర్శకులు వస్తూ సెల్ఫీలు, ఫొటోలు, వీడియోలు తీస్తూ సందడి చేస్తున్నారు. దీంతో ఈ ప్రాంగణం ఓ మంచి సెల్ఫీస్పాట్‌గా మారింది.

# పోరాటాలు చేసింది మేము పదవులు అనుభవించేది మీరు



**హనుమకొండ :** రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు మరోసారి చేదు అనుభవం ఎదురైంది. పబ్లిక్‌గానే కొండా సురేఖపై ఓ స్వాతంత్ర్య సమరయోధుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటాలు మేము చేస్తే.. మీరు పదవులు అనుభవిస్తున్నారంటూ మంత్రి సురేఖపై ఆయన మండిపడ్డారు. హనుమకొండలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కొండా సురేఖ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను కొండా సురేఖ సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రిపై ప్రతాప్ రెడ్డి అనే ఫ్రీడమ్ ఫైటర్ నిప్పులు చెరిగారు. తన సమస్య చెప్పుకుందామంటే కలెక్టర్ అపాయింట్మెంట్ ఇవ్వడం లేదని, కోర్టు తీర్పు ఉందని చెప్పినా కనీసం పట్టించుకోవడంలేదని కొండా సురేఖకు ప్రతాప్ రెడ్డి తెలుపుతూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. పోరాటాలు మేము చేస్తే, పదవులు మీరు అనుభవిస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేశారయన. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# ప్రయాణికులకు గుడ్ న్యూస్ ఆ రూట్లలో టికెట్ రేట్లు తగ్గింపు

**హైదరాబాద్ :** ప్రయాణికులను ఆకట్టుకునేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వినూత్న ఆఫర్లను తీసుకొస్తుంది. పండగ సీజన్‌లలో నగదు బహుమతులు వంటి పథకాలతో ఆక్యుపెన్సీ రేషియోను పెంచుకుంటున్న టీజీఎస్ఆర్టీసీ.. తాజాగా మరో బంపర్ ఆఫర్‌ను ప్రకటించింది. హైదరాబాద్ బెంగళూరు మధ్య నడిచే బస్సులలో ప్రయాణ ఛార్జీలపై 20 నుంచి 25 శాతం వరకు డిస్కౌంట్ అందిస్తోంది. ప్రస్తుతం ఈ రెండు నగరాల మధ్య టీజీఎస్ఆర్టీసీకి చెందిన పలు రకాల బస్సు సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. ఇందులో సూపర్ లగ్జరీ, రాజధాని, లహరి ఏసీ స్లీపర్ కమ్ సీటర్, లహరి నాన్ ఏసీ సీటర్ కమ్ స్లీపర్, లహరి ఏసీ స్లీపర్ బస్సులు ఉన్నాయి. జహీరాబాద్, వరంగల్, ఖమ్మం, మియాపూర్, పికెట్, నిజామాబాద్ వంటి డిపోల నుంచి మొత్తం 24కు పైగా




సర్వీసులు ప్రతిరోజు ప్రయాణికులకు సేవలు అందిస్తున్నాయి.ఈ బస్సుల్లో డిస్కౌంట్ఈ డిస్కౌంట్ ఆఫర్ సూపర్ లగ్జరీ %-% లహరి ఏసీ బస్సులకు వర్తిస్తుందని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం వెల్లడించింది. సూపర్ లగ్జరీ బస్సులలో ప్రస్తుత ఛార్జీలలో 20 శాతం తగ్గింపు లభిస్తుంది. లహరి ఏసీ బస్సులలో 25 శాతం మేర ఛార్జీలు తగ్గుతాయి. ఈ డిస్కౌంట్ ద్వారా ఒక్కో టికెట్‌పై ప్రయాణికులకు రూ.100 నుంచి రూ.150 వరకు ఆదా అవుతుంది.ఈ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవాలని టీజీఎస్ఆర్టీసీ కోరుతుంది. తమ అధికారిక వెబ్‌సైట్ ద్వారా టికెట్లను బుక్ చేసుకోవాలని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ప్రయాణికులకు సూచించారు. ఈ నిర్ణయం ద్వారా బెంగళూరు వైపు ప్రయాణించే వారికి కొద్దిగా భారం తగ్గనుంది.

# నల్లగొండ జిల్లాలో నడిరోడ్డుపై గంజాయి బ్యాచ్ వీరంగం



**నల్లగొండ :** గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని కాంగ్రెస్ సర్కార్ ప్రగల్భాలు పలుకుతున్నప్పటికీ ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదు. రాష్ట్రంలో రోజు రోజుకి గంజాయి బ్యాచ్ ఆగడాలు పెరిగిపోతున్నాయి. నల్గొండ జిల్లాలో నడి రోడ్డుపై గంజాయి బ్యాచ్ వీరంగం సృష్టించింది. తిప్పర్తిలో పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న సంజీవరెడ్డి అనే కుటుంబంపై.. గంజాయి మత్తులో యువకులు దాడి చేసి బీభత్సం సృష్టించారు. తిప్పర్తి హైవేపై అటుగా వెళ్ళే ఆర్టీసీ బస్సుపైన దాడి చేశారు. అంతటితో ఆగకుండా ఓ లారీ మీదకు ఫోన్ విసిరికొట్టాడు. వేగంగా వెళ్తున్న వాహనాలకు అడ్డుగా వెళ్లి.. భయానక వాతావరణం సృష్టించారు. గంజాయి బ్యాచ్ వీరంగంతో స్థానికులు, వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. గంజాయి సేవించి.. దాడులకు పాల్పడుతున్నయువకులపైకఠిన తీసుకోవాలని స్థానికులు పోలీసులను డిమాండ్ చేస్తున్నారు.

# రేషన్‌కార్డుదారులకు గుడ్‌న్యూస్ వచ్చే నెల సరుకులతో పాటు అది కూడా ఇస్తారు

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం వచ్చే నెలలో రేషన్ కార్డుదారులకు సన్న బియ్యంతో పాటు పర్యావరణహిత బ్యాగులను పంపిణీ చేయనుంది. ఈ బ్యాగులు ఇప్పటికే జిల్లాల్లోని గోదాములకు చేరుకున్నాయి. వీటిపై 'అందరికీ సన్న బియ్యం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం' అనే నినాదం, ఆరు గ్యారెంటీ పథకాల వివరాలు ముద్రించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంతో పాటు, ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచడం ఈ కార్యక్రమం లక్ష్యం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు శుభవార్త తెలిపింది. వచ్చే నెలలో రేషన్ పంపిణీలో భాగంగా సన్నబియ్యంతో పాటు, పర్యావరణహిత బ్యాగులను కూడా పంపిణీ చేయనుంది. ఈ ప్రత్యేక బ్యాగులు ఇప్పటికే జిల్లాల్లోని ఎంఎల్ఎస్ (మెయిన్ లీగల్ సప్లై) గోదాములకు చేరుకున్నాయి. గోదాముల నుంచి రేషన్ డీలర్ల కార్డుల సంఖ్య ఆధారంగా ఈ బ్యాగులను సరఫరా చేస్తారు. ఈ పర్యావరణహిత బ్యాగులపై ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను ప్రస్తావించడంతో పాటు.. 'అందరికీ సన్న బియ్యం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం' అనే నినాదాన్ని ముద్రించారు. ఈ చొరవతో ప్రభుత్వం తన కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. గత ప్రభుత్వ హయాంలో సన్న బియ్యం పంపిణీలో ఇబ్బందులు ఎదురైన నేపథ్యంలో.. ప్రస్తుత ప్రభుత్వం



ఈ విషయంలో ప్రాధాన్యత ఇస్తుందని ఈ నినాదం ద్వారా తెలియజేస్తోంది. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా ప్లాస్టిక్ కవర్లకు బదులుగా ఈ బ్యాగులను పంపిణీ చేయడం ఒక మంచి అడుగుగా భావించవచ్చు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని లక్షలాది రేషన్ కార్డుదారులకు లబ్ధి చేకూర్చనుంది.ఇక తెలంగాణ ప్రభుత్వం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీని చేపట్టింది. జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లో ఈ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనితో పాటు, కొత్తగా కార్డులు పొందిన వారికి సెప్టెంబర్ నెల నుంచి రేషన్ సరుకులు అందించనున్నారు. జూలై 25 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారు. మొదటి దశలో.. 5.61 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేశారు. కొత్తగా కార్డులు పొందిన వారికి సెప్టెంబర్ నెల నుంచి రేషన్ బియ్యం మరియు ఇతర సరుకులు పంపిణీ చేయబడతాయి. జూన్ నెలలోనే మూడు నెలల కోటా బియ్యాన్ని పంపిణీ చేసినందున, జూలై, ఆగస్టు నెలలకు సరుకులు ఇవ్వలేదు.కొత్తగా మంజూరైన కార్డుల డిజైన్లు ఇంకా ఖరారు కానందున, ప్రస్తుతం సీఎం, మంత్రి ఉత్తమ్ ఫోటోలతో కూడిన మంజూరు పత్రాలను అందిస్తున్నారు. ఈ పత్రాలను చూపించి లబ్ధిదారులు సెప్టెంబర్ నుంచి రేషన్ తీసుకోవచ్చు. ప్రస్తుతం తెలంగాణలో సుమారు 96 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటి ద్వారా సుమారు 3.10 కోట్ల మందికి సన్న బియ్యం సరఫరా అవుతోంది. కొత్తగా మంజూరైన కార్డులతో ఈ సంఖ్య మరింత పెరగనుంది. దీనితో పాటు, కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి ఎలాంటి గడువు లేదని, అర్హత ఉన్నవారు ఎప్పుడైనా మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు. ఈ కొత్త రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులు ఆరు గ్యారెంటీ పథకాలైన ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి వంటి వాటికి అర్హులు అవుతారు.

# ఘనంగా 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం - సీపీఐ



79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా లీడర్ కోలన్ నర్సింహా రెడ్డి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశీ. యాదయ్య, దస్తగిరి, బాలకృష్ణ,భాగ్యమ్మ, నర్సమ్మ, జీతయ్య, తదితరులు పాల్గొన్నారు.





రావి నారాయణరెడ్డి నగర్. అసోసియేషన్ కార్యాలయము నందు. 79 వ స్వాతంత్ర దినోత్సవ జెండా పతాకావిష్కరించిన. కాలనీ అధ్యక్షులు సాతాల గోపాల్

# ఫామ్‌హౌస్‌కు చేరుకున్న కవిత

సిద్దిపేట, ఆగస్ట్ 15: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఎర్రవల్లిలో తన తండ్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. ఆమె చిన్న కుమారుడు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో అతడికి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకునేందుకు కవితతోపాటు ఆమె కుటుంబ సభ్యులు ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున తన కుమారుడితో కలిసి.. కవిత అమెరికాకు బయలుదేరి వెళ్లనున్నారు. 15 రోజుల పాటు కవిత అమెరికాలో ఉండనున్నారు. కుమారుడిని అమెరికాలో యూనివర్శిటీలో జాయిన్ చేసి.. కొన్ని రోజులు ఆమె అక్కడే ఉండి.. అనంతరం హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఇప్పటికే కవిత పెద్ద కుమారుడు అమెరికాలో ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న తర్వాత.. కవిత తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ బయలుదేరి



వెళ్లనున్నారు.మరోవైపు మాజీ సీఎం కేసీఆర్ పార్టీలోని కీలక నేతలకు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు రావాలని ఆదేశించారు. దీంతో కేటీఆర్, హరీష్ రావులతోపాటు పలువురు కీలక నేతలు ఇప్పటికే ఎర్రవల్లికి పయనమయ్యారు. మరికొద్ది రోజుల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై చర్చించనున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నట్లు తెలుస్తుంది. అలాగే అసెంబ్లీ సమావేశాలు, కాళేశ్వరం ప్రాజెక్ట రిపోర్ట్ తదితర అంశాలపై చర్చించే అవకాశమున్నట్లు సమాచారం.బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళు పూర్తయిన సందర్భంగా ఏప్రిల్‌లో వరంగల్ వేదికగా ఆ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభ అనంతరం ఆ పార్టీ చీఫ్ కేసీఆర్‌కు ఆయన కుమార్తె కవిత లేఖ రాయడం.. ఆ లేఖ ఇటీవల బహిర్గతం కావడంతో.. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ పార్టీలకు ఆయుధం దొరికినట్లు అయింది. అంతేకాకుండా.. బీఆర్ఎస్ పార్టీలో లుకలుకలు ఈ లేఖ ద్వారా బహిర్గతమైనట్లు అయింది. దీంతో కవితతో కేసీఆర్, కేటీఆర్‌లు అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఒక ప్రచారం సైతం సాగుతోంది. అలాంటి వేళ.. కవిత శుక్రవారం ఎర్రవల్లిలోని తన తండ్రి ఫామ్‌హౌస్‌కు చేరుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది

# అక్రమ సరోగసీ, ఎగ్ డొనేట్ చేస్తున్న వారిని అరెస్ట్ చేసిన మేడ్చల్ పోలీసులు



**మేడ్చల్, ఆగస్టు 15 :** అక్రమ సరోగసీకి పాల్పడుతున్న వ్యక్తుల్ని, ఎగ్ డొనేట్ చేస్తున్న వారిని అరెస్ట్ చేశామని మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లో ఏడుగురు మహిళలు, ఒక పురుషుడు మొత్తం 8 మంది కమర్షియల్ సరోగసీ, అక్రమ ఎగ్ ట్రేడింగ్ చేస్తూ పట్టుబడ్డారని డీసీపీ తెలిపారు. పిల్లలు లేని జంటలను టార్గెట్ గా చేసుకుని నిందితులు 15- 20 లక్షలు డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలు నర్రెద్దుల లక్ష్మిరెడ్డి అలియాస్ లక్ష్మి గతంలో ఎగ్ డోనర్, సరోగసి మదర్‌గా పని చేసిన అనుభవం ఉందని .. గత అనుభవంతో సులభ పద్ధతిలో డబ్బులు సంపాదించాలని అక్రమ సరోగసి విధానానికి తెరలేపి ఏజెంట్లుగా పనిచేస్తున్నారని డీసీపీ తెలిపారు.లక్ష్మీ రెడ్డి కుమారుడు 2 నిందితుడు నరేందర్ రెడ్డి లో కెమికల్ ఇంజనీరింగ్ చదివాడని, అమ్మకి తోడుగా ఈ వ్యాపారంలోకి దిగాడని డీసీపీ చెప్పారు. డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను టార్గెట్ గా చేసుకుని ఎగ్ డొనేట్ చేయించడంతోపాటు, సరోగసికి ఒప్పిస్తున్నారని, నిందితుల దగ్గర నుంచి 6.47 లక్షల నగదు, లెనోవో ల్యాప్‌టాప్, ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. సిరంజీలు, గర్భధారణ మందులు, హార్మోన్ ఇంజెక్షన్లు, హెగ్దే హాస్పిటల్ కేస్ షీట్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. వీళ్లిద్దరూ కొన్ని హాస్పిటల్స్ కు ఏజెంట్లకు పనిచేస్తున్నారని డీసీపీ తెలిపారు.

# ఆసియా కప్ కోసం సెలక్షన్ తిప్పలు




టీ20 జట్టులో టెస్టు సారథి సెట్ అవుతాడా శాంసన్‌పై వేటు తప్పదా19న జట్టును ప్రకటించే అవకాశం ముంబై వచ్చే నెలలో యూఏఈ వేదికగా జరగాల్సి ఉన్న ఆసియా కప్‌నకు జట్టును ఎంపిక చేసేందుకు గాను సెలక్టర్లకు సెలక్షన్ తిప్పలు తప్పడం లేదు. ఈనెల 19న అజిత్ అగార్కర్ నేతృత్వంలోని ఆలిండియా సెలక్షన్ కమిటీ.. ఆసియా కప్‌లో పాల్గొనబోయే భారత జట్టును ప్రకటించనుంది. ఈ నేపథ్యంలో జట్టులో ఎవరుంటారు? ఎవరిపై వేటు పడొచ్చు? అన్న చర్చ నడుస్తున్నది. ముఖ్యం గా ఫార్మాట్‌కు ఒక్కో కెప్టెన్ విధానానికి వ్యతిరేకమైన బీసీసీఐ.. దానికి చెక్ పెట్టేందుకు గాను ఇప్పటికే టెస్టు పగ్గాలు అందుకున్న శుభ్‌మన్ గిల్‌కూ పొట్టి ఫార్మాట్ సారథ్య బాధ్యతలు అప్పజెప్పాలన్న భావనలో ఉన్నట్టు బోర్డు వర్గాల వినికిడి. ఈ క్రమంలో అతడిని ఆసియా కప్ కోసం సూర్యకుమార్ యాదవ్‌కు డిప్యూటీగా నియమి ంచనున్నట్టు గత కొన్నిరోజులుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి.ప్రస్తుతం టీ20 జట్టుకు సూర్య సారథి కాగా అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. అయితే గిల్ టీ20 జట్టులోకి వస్తే ఓపెనర్ సంజూ శాంసన్ పరిస్థితి ఏంటన్నది ప్రశ్నార్థకం. ఈ ఫార్మాట్‌లో శాంసన్, అభిషేక్ శర్మ గడిచిన ఏడాదికాలంగా నిలకడగా రాణిస్తున్నారు. మరి ఈ జోడీని విడదీసి సెలక్టర్లు.. అభిషేక్‌కు జతగా గిల్‌ను పంపిస్తారా అనేది చర్చనీయాంశంగా మారింది. సంజూకు గిల్‌తో పాటు వికెట్ కీపర్ బ్యాటర్ జితేశ్ శర్మతోనూ తీవ్ర పోటీ నెలకొంది. ఈ ఏడాది ఐపీఎల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మిడిలార్డర్‌లో అతడు ఉపయుక్తకరమైన బ్యాటర్. ఆల్‌రౌండర్ల విషయంలోనూ సెలక్టర్లకు తిప్పలు తప్పడం లేదు. హార్దిక్ పాండ్యా, నితీశ్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్‌లో ఎవర్ని ఆడిస్తారనేది ఆసక్తికరం. ఇక ఇంగ్లండ్‌తో మూడు టెస్టులు ఆడిన బుమ్రా.. ఆసియా కప్‌లో ఆడతాడా? లేదా? అన్నదానిపై ఇంకా అనిశ్చితి కొనసాగుతున్నది.

# నా ప్రియశిష్యుడు నేను కోచింగ్ ఇచ్చిన అత్యుత్తమ ఆటగాడు అతడే




భారత క్రికెట్‌లో తొలి వరల్డ్ కప్ హీరో అయిన రవి శాస్త్రి ఆపై కోచ్‌గా చెరగని ముద్ర వేశాడు. తన మార్గనిర్దేశనంలో జట్టును నంబర్ 1గా నిలిపాడీ వెటరన్ ప్లేయర్. ప్రస్తుతం కామెంటేటర్‌గా అభిమానులను రంజింపజే స్తున్న శాస్త్రి తన దగ్గర కోచింగ్ తీసుకున్న వాళ్లలో అత్యుత్తమ ఆటగాడి పేరును వెల్లడిం చాడు. అతడు ఎవరో కాదు.. విరాట్ కోహ్లీ. పరస్పర అవగాహనతో అద్భుతమైన ఫలితాలు రాబట్టిన వీరిద్దరిది నాలుగేళ్ల సావాసం. ఇంతకూ రవి శాస్త్రి రన్ మెషీన్ విరాట్‌నే ఎందుకు తన బెస్ట్ ఛాయిస్‌గా ఎంచుకున్నాడో తెలుసా..'నేను జాతీయ జట్టుక కోచ్‌గా పనిచేసిన రోజుల్లో కోహ్లీ అసాధారణంగా కనిపించేవాడు. మైదానంలో చిరుతలా కదిలే అతడు ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించాల నుకుంటాడు. ముఖాముఖి ఎదురుపడినా ఏమాత్రం వెనక్కి తగ్గడు. మెరుగైన ప్రదర్శన చేసేందుకు చాలా కష్టపడతాడు. కానీ, చాలా చక్కని షాట్లతో అలరిస్తాడు' అని స్కై స్పోర్ట్స్ యూట్యూబ్ ఛానెల్లో శాస్త్రి తన డియరెస్ట్ ప్లేయర్ కోహ్లీపై ప్రశంసలు కురిపిం చాడు.'కెప్టెన్‌గా విరాట్ గొప్పగా రాణించడంలో రవి శాస్త్రి పాత్ర చాలానే ఉంది. అతడి సలహాలు, సూచనలతో ఆటగాడిగా, సారథిగా కోహ్లీ ఎదురులేని శక్తిగా అవతరించాడు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ.. 'కోహ్లీ అద్భుతమైన ప్లేయర్. మేమిద్దరం ఐదేళ్లలో జట్టును టెస్టుల్లో నంబర్ 1గా నిలిపాం. బ్యాటర్‌గా విరాట్ సాధించిన ఘన తలు చాలానే. ముఖ్యంగా ఆస్ట్రేలియా, దక్షిణా ఫ్రికా, ఇంగ్లండ్ పర్యటనలో విరాట్ ఆడిన తీరు.. ముందుండి జట్టును నడిపించిన విధానం వర్ణణాతీతం అందుకే.. నేను కోచింగ్ ఇచ్చిన వాళ్లలో అత్యుత్తమ ఆటగాడిగా కోహ్లని ఎంపిక చేశాను. కెప్టెన్సీకి అవసరమైన అన్ని లక్షణాలు ఉన్నందునే ధోనీ వారసుడిగా విరాట్‌కు పగ్గాలు అప్పగించాలని నేను సూచించాను' అని శాస్త్రి వెల్లడించాడు. 2017 నుంచి 2021 వరకూ ఈ మాజీ ప్లేయర్ భారత జట్టుకు హెడ్‌కోచ్‌గా సేవలందిం చాడు.18 శతకాలుధోనీ నుంచి 2014లో టెస్టు పగ్గాలు అందుకున్న విరాట్.. ఆస్ట్రేలియా పర్యటనలో రెండు సెంచరీలతో నాయకుడిగా తన చేవను చాటాడు. ఆ తర్వాతి ఐదేళ్లు రెడ్ బాల్ క్రికెట్‌లో శతకాలతో.. పరుగుల వరదతో ప్రకంపనాలు సృష్టించాడీ స్టార్. ఈ కాలంలో 63.27 సగటుతో 4,492 రన్స్ కొట్టిన కోహ్లీ 18 శతకాలు సాధించాడు. అదే జోరు కొనసాగిస్తాడనుకుంటే 2021 తర్వాత టచ్ కోల్పోయాడు. మూడేళ్ల తర్వాత ఆస్ట్రేలియాపై సెంచరీతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చాడు కింగ్. టీ20 వరల్డ్ కప్ గెలుపొందిన అనంతరం పొట్టి ఫార్మాట్‌ను వీడిన కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలికాడు. ఇంగ్లండ్‌లో ఐదు టెస్టుల సిరీస్‌కు ముందే రిటైర్మెంట్ ప్రకటించి అందర్నీ షాక్‌లో ముంచెత్తాడు

# నేను దీన్ని చాలా ద్వేషిస్తున్నాను



నేను దీన్ని చాలా ద్వేషిస్తున్నాను.. పంత్ పోస్ట్ వైరల్.: టీమిండియాకు గిఫ్టెడ్ ప్లేయర్‌లా దొరికిన పంత్ ప్రస్తుతం గాయం నుంచి వేగంగా కోలుకుంటున్నాడు. తాజాగా తన రికవరీపై అప్‌డేట్ ఇచ్చాడీ చిచ్చరపిడుగు. సుదీర్ఘ ఫార్మాట్‌లో సూపర్ స్టార్ అనిపి ంచుకుంటున్న భారత క్రికెటర్ రిషభ్ పంత్ మైదానంలో ఉన్నాడంటే ఆ సందడే వేరు. బ్యాట్‌తో ప్రత్యర్థుల భరతం పట్టే అతడు.. వికెట్ల వెనకాల చురుగ్గా కదులుతూ 'వారెవా' అనిపిస్తాడు. టీమిండియాకు గిఫ్టెడ్ ప్లేయర్‌లా దొరికిన పంత్ ప్రస్తుతం గాయం నుంచి వేగంగా కోలుకుంటున్నాడు. తాజాగా తన రికవరీపై అప్‌డేట్ ఇచ్చాడీ చిచ్చరపిడుగు. ఇంగ్లండ్ గడ్డపై చివరి టెస్టుకు, కొన్ని రోజులు ఆటకు తనను దూరం చేసిన పాదం గాయం ఏమాత్రం తనకు నచ్చడం లేదని ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టాడీ డాషింగ్ బ్యాటర్. గురువారం పంత్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో 'నేను దీన్ని చాలా ద్వేషిస్తున్నాను' అంటూ పట్టీతో ఉన్న తన కుడి పాదం ఫొటోను పంచుకున్నాడీ వైస్ కెప్టెన్. అతడి పోస్ట్ చూసిన అభిమానులు పంత్.. వి మిస్ యూ.. నువ్వు త్వరగా కోలుకోవాలి అంటూ కామెంట్లు పెడుతు న్నారు.మాంచెస్టర్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో క్రిస్ వోక్స్ బంతిని స్వీప్ షాట్ ఆడబోయి గాయపడ్డాడు పంత్. మెరుపు వేగంతో వచ్చిన ఆ బంతి అతడి కుడి పాదం చివరి వేళ్లకు బలంగా తాకడంతో నొప్పితో విలవిలలాడు. ఫిజియో వచ్చి పరీక్షించాక రిటైర్డ్ హర్ట్‌గా డగౌట్ చేరిన పంత్.. శార్దూల్ ఠాకూర్ వికెట్ పడ్డాక కుంటుతూనే క్రీజులోకి వచాడు. టెయిలెండర్ల సాయంతో స్కోర్ బోర్డును నడిపించిన పంత్.. కార్సే ఓవర్లో సిక్సర్ బాది.. హాఫ్ సెంచరీతో జట్టును ఆదుకున్నాడు. వైద్య పరీక్షల తర్వాత ఎముక విరిగిందని తెలిసినా టీమ్ కోసం మైదానంలోకి దిగిన అతడు.. రెండో ఇన్నింగ్స్‌లోనూ ఆడేందుకు సిద్ధమయ్యాడు. పంత్ సంచరీ అభివాదం. కానీ.. జడేజా, సుందర్‌లు అజేయ శతకాలతో మ్యాచ్‌ను డ్రాగా ముగించారు. అయితే.. గాయం తీవ్రత కారణంగా పంత్ చివరిదైన ఓవల్ టెస్టుకు దూరమయ్యాడు. ఇంగ్లండ్ గడ్డపై తనదైన శైలిలో దుమ్మురేపిన ఈ విధ్వంసక బ్యాటర్ హెడింగ్లే టెస్టు రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలతో చరిత్ర సృష్టించాడు. మొత్తంగా అండర్సన్ %-% టెండూల్కర్ ట్రోఫీలో ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించి 479 పరుగులతో రాణించాడు.

# భారత్‌కు విచ్చేస్తున్న ఫుట్‌బాల్ మాంత్రికుడు




భారత్‌లోని క్రీడాభిమానులకు గుడ్‌న్యూస్. ఫుట్‌బాల్ మాంత్రికుడు క్రిస్టియానో రొనాల్డో త్వరలోనే ఇండియాకు వస్తున్నాడు. తన ఆటతో మన ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతు న్నాడీ లెజెండ్. ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ మ్యాచ్ కోసం ఈ స్టార్ ఫార్వర్డ్ మనదేశం రానున్నాడు. శుక్రవారం ఆసియా ఫుట్‌బాల్ సంఘం లీగ్ డ్రాలను ప్రకటించింది.మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లోని ఏఎఫ్‌సీ హౌస్‌లో ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ 2025-26 సీజన్ డ్రా తీశారు. రొనాల్డో సారథ్యం వహిస్తున్న అల్ నస్రీ క్లబ్ గ్రూప్ డీలో ఉంది. అదే గ్రూప్‌లో ఇండియన్ సూపర్ లీగ్‌కు చెందిన ఎఫ్‌సీ గోవా జట్టు కూడా ఉండడంతో ఈ వెటన్ ప్లేయర్ రాక అనివార్యం కానుంది.గ్రూప్ డీలో ఎఫ్‌సీ గోవా, అల్ జవ్రా ఎఫ్‌సీ (ఇరాక్), ఎఫ్‌సీ ఇస్తిక్లోల్(తజకిస్థాన్) జట్లు ఉన్నాయి. రొనాల్డో కెప్టెన్సీలో అద్భుత విజయాలు సాధిస్తున్న అల్ నస్రీ క్లబ్ సౌదీ ప్రో లీగ్‌లో మూడో స్థానంతో ఈ లీగ్‌కు అర్హత సాధించింది. ఐఎస్ఎల్ 2024/25 లీగ్ సీజన్‌లో గోవా టీమ్ రెండో స్థానంలో నిలిచింది. మే నెలలో సూపర్ కప్‌లో విజేతగా నిలిచి ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది గోవా. అదే జోష్‌తో ఒమన్‌కు చెందిన అల్ సీబ్ జట్టును ఓడించి ఏఎఫ్‌సీ లీగ్‌లో ఆడే అవకాశం దక్కించుకుంది.

# వాణిజ్య లోటు పైపైకి గత నెల 8 నెలల గరిష్ఠానికి చేరిక




జూలైలో 27.35 బిలియన్ డాలర్లుగా నమోదుదేశ దిగుమతుల్లో ఎగుమతులు దాదా పు సగానికి పరిమితం తాజా అధికారిక గణాంకాల్లో వెల్లడి దేశంలో ఎగుమతులు, దిగుమ తుల మధ్య వ్యత్యాసానికి సూచికగా ఉండే వాణిజ్య లోటు గత నెలలో ఏకంగా 8 నెలల గరిష్ఠాన్ని తాకింది. గురువారం విడుదలైన కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారిక గణాంకాల ప్రకారం జూలైలో భారత వాణిజ్య లోటు 27.35 బిలియన్ డాలర్లుగా నమోదైంది. గత ఏడాది నవంబర్ తర్వాత ఇదే అత్యధికం కావడం గమనార్హం. నాడు 31.77 బిలియన్ డాలర్లుగా వాణిజ్య లోటు ఉన్నది. జూలైలో దేశంలోకి ఆయా దేశాల నుంచి వచ్చిన దిగుమతుల్లో.. మన దేశం నుంచి వివిధ దేశాలకు వెళ్లిన ఎగుమతులు దాదాపు సగానికే పరిమితమయ్యాయి మరి.ఇదీ సంగతి దేశీయ ఎగుమతులు గత నెలలో 37.24 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. దీంతో గతంతో పోల్చితే 7.29 శాతం వృద్ధి కనిపిస్తున్నది. నిజానికి అంతకుముందు రెండు నెలలూ ఎగుమతులు పడిపోయాయి. అయితే జూలైలో పుంజుకున్నాయి. మరోవైపు దేశంలోకి దిగుమతుల విలువ 64.59 బిలియన్ డాలర్లుగా ఉన్నది. మునుపటితో చూస్తే 8.6 శాతం పెరిగింది. అందుకే వాణిజ్య లోటు ఇంతలా ఎగిసిందని మార్కెట్ నిపుణులు ప్రస్తుత పరిస్థితిని విశ్లేషిస్తున్నారు. కాగా, దేశంలో అన్ని రకాల వస్తూత్పత్తుల తయారీ పెరిగితే.. దిగుమతుల్ని తగ్గించుకోవచ్చని, తద్వారా విదేశీ మారకపు నిల్వలను కాపాడుకోవచ్చని అంటున్నారు. అలాగే ప్రస్తుతం అమెరికా టారిఫ్‌ల దృష్ట్యా ఆయా దేశాలకు ఎగుమతుల్ని పెంచుకోవడానికున్న అవకాశాలను అన్వేషించాలని కూడా కేంద్ర ప్రభుత్వానికి వారు సూచిస్తున్నారు. ఫలితంగా వాణిజ్య లోటును కట్టడి చేయవచ్చని, డాలర్ల రాకనూ పెంచుకోవచ్చని సలహా ఇస్తున్నారుఏప్రిల్-జూలైలో.. ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి 4 నెలల్లో (ఏప్రిల్-జూలై) దేశ ఎగుమతులు 3.07 శాతం పెరిగి 149.2 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అయితే ఇదే సమయంలో దిగుమతులు 5.36 శాతం ఎగిసి 244.01 బిలియన్ డాలర్లుగా నమోదు కావడం గమనార్హం. దీంతో వాణిజ్య లోటు 94.81 బిలియన్ డాలర్లుగా ఉన్నది. కాగా, దేశ ఎగుమతుల ప్రోత్సాహానికి తీసుకోవాల్సిన చర్యలను త్వరలోనే ప్రకటిస్తామని ఈ సందర్భంగా కేంద్ర వాణిజ్య కార్యదర్శి సునీల్ భరత్‌వాల్ అన్నారు.అమెరికాతో ఇలా..ఈ జూలైలో అమెరికాకు భారత్ నుంచి వెళ్లిన ఎగుమతుల్లో 19.94 శాతం వృద్ధి కనిపిస్తున్నది. గత నెల అగ్రరాజ్యానికి 8.01 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. అలాగే అమెరికా నుంచి మన దేశానికి దిగుమతులు 13.78 శాతం పెరిగి 4.55 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూలైలో అమెరికాకు భారత ఎగుమతులు 21.64 శాతం పెరిగి 33.53 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అమెరికా నుంచి దిగుమతులు 12.33 శాతం ఎక్కువై 17.41 బిలియన్ డాలర్లకు చేరాయి. కాగా, ఈ ఆర్థిక సంవత్సరం మొదలు (ఏప్రిల్ నుంచి) అమెరికాకు భారత ఎగుమతులు నెలనెలా పెరుగుతూనే ఉన్నాయి. అయితే ఈ నెల (ఆగస్టు) నుంచి పడిపోవచ్చన్న అంచనాలున్నాయి. అమెరికాలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై ట్రంప్ విధించిన సుంకాలే ఇందుకు కారణం. సెప్టెంబర్‌లో ఇవి మరింతగా క్షీణించే అవకాశాలూ కనిపిస్తున్నాయి. 50 శాతం టారిఫ్‌ల ప్రభావం ఉండనున్నది. దీంతో ఈ నెలాఖర్లో ఇరు దేశాల మధ్య జరిగే ఆరో విడుత వాణిజ్య చర్చలకు ప్రాధాన్యం ఏర్పడుతున్నది. చర్చలు ఫలిస్తే సుంకాల భారం తగ్గే అవకాశాలున్నాయి.

# ఏటీఎంలలో పెరుగుతున్న చిన్న నోట్లు



హైదరాబాద్, ఆగస్టు : ఏటీఎంలలో రూ.500 నోట్లతోపాటు చిన్న నోట్లు (రూ.200, రూ.100 నోట్లు) కూడా ఎక్కువగా అందుబాటులో ఉంటున్నాయి. రూ.500 నోట్లను రద్దు చేస్తున్నట్టు ఇటీవల మీడియా, సోషల్ మీడియాల్లో వార్తలు చక్కర్లు కొట్టిన నేపథ్యంలో ఇది ప్రాధాన్యంగా మారింది. నిజానికి ఈ అంశంపై ఇటీవలే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. రూ.500 నోట్లను రద్దుచేసే యోచనదీ లేదని.. అయినప్పటికీ ఏటీఎంల ద్వారా చిన్న నోట్ల చలామణిని పెంచుతున్నట్టు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.ప్రజల అవసరాల దృష్ట్యానే ఇదంతా అని వివరించారు. కాగా, ఈ ఏడాది సెప్టెంబర్ 30నాటికి కనీసం 75 శాతం ఏటీఎంలు, వచ్చే ఏడాది మార్చి 31కల్లా 90 శాతం బ్యాంకుల్లో తప్పనిసరిగా రూ.100, రూ.200 నోట్లు కూడా అందుబాటులో ఉంచాలని ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అన్ని బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది.

# స్థిరంగా బంగారం ధర ఈ రోజు మీ నగరంలో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే



భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం ధరలు ఇటీవల ఆల్‌టైమ్ గరిష్టానికి చేరువ అయ్యాయి . అయితే ప్రస్తుతం మళ్లీ క్రమంగా కిందికి దిగివస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు (ఆగస్ట్ 15న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 01, 340కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 92, 890కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే బంగారం ధరల్లో మార్పు లేదు.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 01, 490కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 93, 040కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 01, 340కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 92, 890కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

# భారత్ రేటింగ్ పెంపు




న్యూఢిల్లీ: భారత్ మృత ఆర్థిక వ్యవస్థ అని నోరు పారేసుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఆ దేశానికే చెందిన ప్రముఖ అంతర్జాతీయ పరపతి రేటింగ్ సంస్థ 'ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్' గట్టి సమాధానం ఇచ్చింది. దీర్ఘకాలిక దృష్టితో చూస్తే భారత ఆర్థిక వ్యవస్థ పునాదులు చాలా పటిష్ఠంగా ఉన్నట్టు తెలిపింది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని భారత దేశ సార్వభౌమ పరపతి రేటింగ్‌ను 'బీబీబీ మైనస్' స్థాయి నుంచి 'బీబీబీ' స్థాయికి పెంచుతున్నట్టు ప్రకటించింది. గత 18 సంవత్సరాల్లో ఈ సంస్థ మన దేశ పరపతి రేటింగ్‌ను పెంచడం ఇదే మొదటిసారి. ట్రంప్ సుంకాల పోటు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ స్థిరంగా, హుషారుగా ఉన్నట్టు తెలిపింది. ఈ పరపతి రేటింగ్ పెంపుతో కేంద్ర ప్రభుత్వం, ప్రైవేటు కంపెనీలు తక్కువ వడ్డీకే విదేశాల నుంచి రుణాలు, నిధులు సమీకరించగలుగుతాయని భావిస్తున్నారు. వృద్ధికి ఢోకా లేదుట్రంప్ సుంకాల కత్తి వేలాడుతున్నా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ వృద్ధి రేటుకు ఎలా ంటి ఢోకా ఉండదని ఎస్ అండ్ పీ గ్లోబల్ అంచనా. గత ఆర్థిక సంవత్సరంలోలానే ఈ ఆర్థిక సంవత్సరం కూడా భారత ఆర్థిక వ్యవస్థ 6.5 శాతం వృద్ధి రేటు నమోదు చేస్తుందని తెలి పింది. తగ్గుతున్న వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణం ఇందుకు దోహదం చేస్తాయని పేర్కొంది. పెట్టుబడులకుజిఊతం! పరపతి రేటింగ్ పెంపు విదేశాల నుంచి మన దేశం మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేందుకూ దోహదం చేయనుంది. ఈ రేటింగ్ పెంపుతో మన దేశ మధ్య, దీర్ఘకాలిక అవకాశాలపై దేశ, విదేశీ పెట్టుబడిదారులకు మరింత నమ్మకం ఏర్పడనుంది. దీంతో ఎఫ్‌పీఐలతో పాటు విదేశీ కంపెనీలూ మన దేశంలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తాయని భావిస్తు న్నారు. ట్రంప్ సుంకాలతో అనిశ్చితిలో పడిన భారత ఆర్థిక వ్యవస్థకు ఈ పరపతి రేటింగ్ పెంపు పెద్ద ఊరట అని మద్రాస్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ డైరెక్టర్ ఎన్ఆర్ భానుమూర్తి చెప్పారు. ఈ రేటింగ్స్ ప్రభావం ఫారెక్స్ మార్కెట్లో రూపాయి మారకం రేటు స్థిరపడేందుకూ దోహదం చేస్తుందని ఆర్థిక నిపుణుల అంచనా.అమెరికా రేటింగ్ మాత్రం కిందికి..తాజాగా ట్రంప్ సుంకాల పోటు, అర్థంపర్థం లేని ఆర్థిక విధానాలతో అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY,
printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567